WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూన్ 21, 2024 | సంపుటి - 20 | సంచిక 281 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## నైరుతి ముందే వచ్చినా.. కానరాని వర్షాలు

### కేవలం 20శాతం మాత్రమే నమోదు

**హైదరాబాద్, జూన్20(నినాదం):**

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది దేశంలోకి ముందుగానే ప్రవేశించినా వర్షాలు మాత్రం అంతంతగానే కురుస్తున్నాయి. ఇప్పటికీ ఎండవేడిమి, ఉక్కపోత తగ్గడం లేదు. ఇప్పటి వరకు 20శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్టు భారత వాతావరణ విభాగం ఐఎండీ వెల్లడించింది. జూన్ 12`18 మధ్య రుతుపవనాల కదలికల్లో పెద్దగా పురోగతి కనిపించలేదని పేర్కొన్నది. రానున్న 3`4 రోజుల్లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కోస్తాంధ్ర, బీహార్, జార్కండ్‌లో పరిస్థితులు అనుకూలంగా మారనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.జూన్ 1`18

తరువాయి 2లో..

## మరోసారి ఈడీ సోదాలు కలకలం

### పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో తనిఖీలు

**హైదరాబాద్, జూన్20(నినాదం):**

తెలంగాణలో ఈడీ సోదాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఐటీ, ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పటాన్‌చెరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

తరువాయి 2లో..



పిడిఎస్ మాఫియా ఏర్పాటు చేసుకున్న డంపు

## గుట్టల్లో డంపులు కాపలాగా గుంపులు

- పెద్దపల్లిలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలు
- నర్సింహుల పల్లి గుట్టల్లో 100 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
- జిల్లాలో సివిల్ సప్లై అధికారుల వరుస దాడులు

**పెద్దపల్లి రూరల్ జూన్(నినాదం):**

పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండలం,నర్సింహుల పల్లె లోని ఎల్లమ్మ గుడి సమీపంలో గురువారం అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం భారీ నిల్వను సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. డిఎస్ ఓ ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నర్సింహులపల్లి గుట్టల్లోగల రేణుక ఎల్లమ్మ ఆలయం సమీపంలో పెద్దమొత్తంలో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వచేసినట్లు సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందింది. వెంటనే స్పందించిన డిఎస్ ఓ తన సిబ్బంధితో కలిసి అక్కడకు చేరుకుని పరిశీలించగా, భారీగా నిల్వచేసిన బియ్యం డంపును కనుగొన్నారు. వీరిని చూసిన అక్కడి ఓ గుంపు సదరు అధికారులను నిలువరించేందుకు గుమికూడగా, పోలీసుల రాక చూసి అక్కడి నుండి పరారయ్యారు. ఆపై అక్కడికి ఎవరూ రాకపోవటంతో గుర్తుతెలియని నిల్వగా పరిగణించి సదరు బియ్యం నిల్వను స్వాధీనపరుచుకున్నట్లు డిఎస్‌ఓ తెలిపారు.

# జ్వరం.. వైద్య ఖర్చుల భారం



గౌరెడ్డిపేట లోని పోచమ్మ వాడ

### గౌరెడ్డిపేటలో ఒక్కో కుటుంబానికి రూ.వేలల్లో ఖర్చు

### - ఇప్పటికీ పూర్తిగా తగ్గని జ్వరాలు

**పెద్దపల్లి ప్రతినిధి, పెద్దపల్లి రూరల్, జూన్20 (నినాదం)**

పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేటను జ్వరాలు అతలాకుతలం చేశాయి.దాదాపు 20 రోజులుగా ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. ఇప్పటికీ జ్వరాలు పూర్తిగా తగ్గుముఖం పట్టకపోవడంతో మంచం పట్టిన వారున్నారు. కొంతమందికి జ్వరం తగ్గినా నీరసంతో ఇల్లు దాటని పరిస్థితి నెలకొన్నది. పెద్దపల్లి మండలంలో గౌరెడ్డిపేటలో ఎక్కడా లేనివిధంగా జ్వరాలు విజృంభించడంతో ప్రజలు ఆర్థికంగా, శారీరక సమస్యతో సతమతమవుతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గౌరెడ్డిపేట గ్రామంలో సుమారు 500 మంది జనాభా ఉన్నారు. కాగా ఇక్కడ 20 రోజులుగా విష జ్వరాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి జ్వరాలు సోకిన పరిస్థితిని చాలా కుటుంబాలు ఎదుర్కొన్నాయి. దీనివల్ల ఒక కుటుంబం రూ. పదిహేను వేల నుంచి రూ. 30 వేల దాకా వైద్య ఖర్చుల భారాన్ని మోయాల్సి వచ్చింది. కొందరు అప్పులు కూడా చేశారు. 20 రోజుల నుంచి జ్వరాలు సోకినప్పటికీ అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకోకపోవడంతో రోగుల సంఖ్య పెరిగింది. ఆదిలోనే అరికట్టి ఉంటే ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా ఇబ్బందులు తప్పేవి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అధికారులు గ్రామంలో జ్వరాల తీవ్రత పెరిగాక స్పందించారని స్థానికులు ఆరోపించారు. గ్రామంలో శుద్ధ జల కేంద్రంలో నీటి పరీక్షలు సక్రమంగా జరిగి ఉంటే తమకు అనారోగ్యం బాధపడే అవకాశం ఉండేది కాదని గౌరెడ్డిపేట ప్రజలు తెలిపారు. ఇప్పటికీ గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డ్ నుంచి దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంకా జ్వరాలు పూర్తిగా తగ్గు ముఖం పట్టలేదు. కొంతమందికి జ్వరాలు తగ్గిన ఒంటి నొప్పులతో బాధపడుతున్నారు.

2లో..



జ్వరం బారిన పడిన కాటం సారమ్మ



బుర్ర శ్యామల



తండ్రీ కొడుకులు



శ్రీరాముల గోపాల్

## నిరుద్యోగుల ఆందోళన

### నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ ధర్నా

**హైదరాబాద్,జూన్20(నినాదం):**

రాష్ట్రంలోని నిరుద్యోగులు ధర్నాల బాట పట్టారు. గ్రూప్`1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని, గ్రూప్`2, గ్రూప్`3 పోస్టులు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ఈ ధర్నాకు పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు. గ్రూప్`2లో 2 వేల పోస్టులు, గ్రూప్ `3లో 3 వేల పోస్టులకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

2లో..

## త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,జూన్20(నినాదం):**

అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ధర్నా చౌక్‌లో విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

## సింగరేణిపై కాంగ్రెస్, బిజెపిల కుట్రలు

### వేలం పాటలను ఎందుకు అడ్డుకోరు

### మండిపడ్డ మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్,జూన్20(నినాదం):**

సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో..



# సింగరేణిపై కాంగ్రెస్,బిజెపిల కుట్రలు

**మొదటిపేజీ తరువాయి**

ఆనాడు 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన తెదేపా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ప్లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆక్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.

## నైరుతి ముందే వచ్చినా.. కానరాని వర్షాలు

**మొదటిపేజీ తరువాయి**

మధ్య భారత్‌లో 64.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ వెల్లడిరచింది. సాధారణంగా ఈ సమయంలో సగటున 80.6 మిమీ వర్షపాతం కురవాల్సి ఉందని తెలిపింది. జూన్ 1నుంచి భారత వాయువ్య ప్రాంతంలో 10.2 మిమీ (సాధారణం కంటే 70శాతం తకువ), మధ్య భారత్‌లో 50.5మిమీ (సాధారణం కంటే 31శాతం తకువ), దక్షిణాదిలో 106.6 మిమీ (సాధారణం కంటే 16శాతం అధికం), తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో 146.7మిమీ అంటే సాధారణం కంటే 15శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ పేరొన్నది.జూన్ దేశవ్యాప్తంగా సాధారణం కంటే తకువ వర్షపాతమే నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో సాధారణం, అంతకంటే ఎకువ, వాయువ్యం, మధ్య భారత్‌లో సాధారణం కంటే తకువ వర్షపాతం నమోదు కావచ్చని పేరొన్నది.

## తెలంగాణలో మరోసారి ఈడీ సోదాలు కలకలం

**మొదటిపేజీ తరువాయి**

గురువారం తెల్లవారు జామున ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఈడీ సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఓ కేసులో మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధు అరెస్ట్ కాగా ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం.

## మిర్చితో నష్టం..పత్తితో కలసి వచ్చేనా?

**మరోమారు పత్తివైపు రైతుల మొగ్గు**

**ఆదిలాబాద్ :** మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండిరచిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండిరచిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారు పత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుడు పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

## మత్తడివాగును ఆధునీకరించాలి

**ఆయకట్టు రైతుల వినతి**

**ఆదిలాబాద్:** జిల్లాలోని తాంసి మండలం వడ్డాడి సమీపంలో నిర్మించిన మత్తడివాగు ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాలకు సాగునీరు అందనుంది. దీనిని పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకుని వస్తే రైతులకు మేలు జరుగనుంది. జిల్లాలోని తాంసి, ఆదిలాబాద్, జైనథ్ మండలాల రైతుల భూములకు సాగునీరు అందించేందుకు తాంసి మండలం వడ్డాడిలో 2004లో మత్తడివాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2008 ఆగస్టులో ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ఈ కాలువ ద్వారా వడ్డాడి, కప్పర్ల, బండలనాగాపూర్, జామిడి, చాందా`టి. సిర్సన్న, భోరజ్, సావర్‌గాం, తరోడ, మల్లాపూర్ భీంసరి, జందాపూర్ గ్రామాల్లోని 8500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పనులు చేపట్టారు. ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. రైతులు పంటలు సాగుచేసే ప్రతి ఎకరానికి సాగునీరు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రాజెక్టుల ఆధునీకీకరణతో ఆయకట్టు భూములు సస్యశ్యామలంగా మారనున్నాయని రైతులు అంటున్నారు. రైతులు రెండు పంటలు సాగుచేసుకునే అవకాశాలుండడంతో ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఈ కాలువ నిర్మాణంతో తాంసి మండలం హస్నాపూర్, పొన్నారి, తలమడుగు మండలం ఖోడద్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

# నిరుద్యోగ యువత ఆందోళన




**మొదటిపేజీ తరువాయి**

గ్రూప్`2, 3 రాతపరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయాలన్నారు. ఇక జీవో 46ను రద్దు చేయాలన్నారు. ధర్నాకు హాజరైన అభ్యర్థులు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి డిమాండ్లను నెరవేరుస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు బల్మూర్ వెంకట్, చింతపండు నవీన్ కుమార్ ఇద్దరు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఎన్నో హామీలిచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీలు అయ్యాక నిరుద్యోగుల బాధలను పట్టించుకోవడం లేదని వాపోయారు. నిరుద్యోగుల సమస్యలపై వారిద్దరూ స్పందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వంత పాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ రాలేదన్నారు.

# పట్టపగలే మేడ్చెల్‌లో దొంగలదోపిడీ

## బంగారం షాపులో చొరబడి దోచుకున్న దుండగులు

హైదరాబాద్,జూన్20:

హైదరాబాద్ నగరంలో పట్టపగలు భారీ చోరనీ జరిగింది. మేడ్చల్ కేంద్రంలో పట్టపగలే పెద్ద దొంగతనం జరిగింది. బంగారం షాపులోకి వచ్చిన దోపిడీ దొంగలు.. కత్తితో షాపు ఓనర్‌ను పొడిచి.. బంగారం దోచుకుని.. బైక్ పై వెళ్లిపోయారు.. సమీపంలోనే పోలీస్ స్టేషన్ సైతం ఉండటం మరింత సంచలనంగా మారింది. గురువారం మధ్యాహ్నం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఆనుకొని ఉన్న జగదాంబ జ్యూవెలరీ షాపుకు ఇద్దరు వచ్చారు. ఇందులో ఒకరు మాస్క్, మరొకరు బురఖాను ధరించి షాపులోకి వచ్చారు. బంగారం కొనే విధంగా నటించిన బురఖా దొంగ తన దగ్గర ఉన్న కత్తితో షాప్ ఓనర్ శేషారంపై దాడి చేసి దొరికినంత బంగారాన్ని ఎత్తికెళ్లారు. వెంటనే షాప్ ఓనర్ కేకలు వేయడంతో దొంగలు బైక్ పై అక్కడినుండి పరారయ్యారు. పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ ను సైతం లెక్కచేయకుండా బంగారం దోపిడీ చేసి పారిపోయారు దొంగలు. ఇదంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాలతో రికార్డు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. దొంగలను అంతరాష్ట్ర ముఠాగా గుర్తించారు. బంగారం ఎంత పోయిందో తెలియాల్సి ఉంది. ఇద్దరు దొంగలు క్షణాల్లో ఓ బంగారం షాపులోకి చొరబడి ఉన్నది మొత్తం ఊడ్చుకుపోయారు. మేడ్చల్‌లో ఉన్న జగదాంబ బంగారం షాపునకు ఇద్దరు దుండగులు బుర్కా వేసుకుని వచ్చారు. కత్తితో షాపు యజమాని మెడ కింద పొడిచి బంగారం ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు ఓ పల్సర్ బైకుపై నగల దుకాణానికి వచ్చారు. ఆ బైకును షాపు ముందే పార్క్ చేసి ఉంచి.. ఇద్దరూ లోనికి వెళ్లారు. ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు బుర్ఖా వేసుకోగా.. మరొక దొంగ సాధారణ దుస్తుల్లోనే ఉన్నాడు. షాపులోనికి ప్రవేశించిన కొన్ని క్షణాల వ్యవధిలోనే తొలుత అక్కడున్న సేల్స్ పర్సన్‌ని బుర్ఖా వేసుకున్న వ్యక్తి బెదిరించారు. అతను వెంటనే లోనికి వెళ్లిపోగా.. ఓనర్ ను బెదిరించి వారు తెచ్చుకున్న బ్యాగుల్లో కొన్ని బంగారు వస్తువులను దోచుకొని బయటికి పరుగులు తీశారు. అప్పటికే ఓనర్ పై బుర్ఖా వేసుకున్న వ్యక్తి కత్తితో దాడి చేశాడు. బయటకు పరుగున వచ్చి బైక్ పై పారిపోతున్న వారిపై ఓ ఇనుప స్టూలుతో సేల్స్ మేన్ దాడి చేశాడు. అయినా వారు బైక్ పై ఉడాయించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## జ్వరం.. వైద్య ఖర్చుల భారం

**నలుగురికి జ్వరం రూ.25 వేలు ఖర్చు**

గ్రామానికి చెందిన బూరం లక్ష్మణ్ కుటుంబంలో నలుగురు జ్వరాల బారిన పడ్డారు. పెద్దపల్లి లోని ఆసుపత్రిలో చికిత్స పొందగా రూ.25 వేల దాకా ఖర్చయ్యాయి. రోజుల తరబడి జ్వరాలతో సతమతమయ్యామని లక్ష్మణ్ కుటుంబ సభ్యులు తెలిపారు.

**గౌరెడ్డిపేటకు చెందిన శ్రీరాముల గోపాల్(70)**



నంబక్క(60) దంపతుల తో పాటు వారి కొడుకు రాజు జ్వరం బారిన పడ్డారు. ముగ్గురికి కలిపి వైద్యం కోసం 30 వేల దాకా ఖర్చయినట్లు తెలిపారు. జ్వరం కాస్త తగ్గినా నీరసంగా ఉంటుందని, ఏ పని చేయలేకపోతున్నామని గోపాల్ తెలిపారు.



గౌరెడ్డిపేటలోని ఒకే కుటుంబంలోని బుర్ర సతీష్, శ్యామల, హాయ్ కిరణ్, కమల్ సందేశ్ జ్వరాల బారిన పడ్డారు. కూతుర్ని చూసేందుకు వచ్చిన శ్యామల తల్లి కాటం లక్ష్మికి కూడా జ్వరం సోకింది. ప్రైవేటు వైద్యానికి వీరందరికీ కలిపి రూ 30 వేల దాకా ఖర్చయినట్లు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో మళ్లీ మనదే అధికారం



హామీలు నెరవేర్చని చంద్రబాబుకు సింగిల్ డిజిట్

ప్రజల్లోకి వెళ్లి వారికి అండగా పోరాటం చేద్దాం

అసెంబ్లీలో పోరాడేకన్నా ప్రజల్లో ఉండడమే బెటర్

పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో జగన్ సూచన

ముఖం చాటేసిన పులువురు సీనియర్ నేతలు

**అమరావతి, నినాదం:**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిపాలైన వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ భేటీ అయ్యారు. 2029లో మళ్లీ వైసీపీనే వస్తుందంటూ వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. 2029 వచ్చే నాటికి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తారని అన్నారు. ప్రజలు ఇవన్నీ గుర్తు పెట్టుకుని వైసీపీని ఆశీర్వదిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అప్పుడు చంద్రబాబుకు కేవలం సింగిల్ డిజిట్ మాత్రమే వస్తుందని.. జరగబోయేది ఇదేనని అన్నారు. మనం విశ్వసనీయతతో రాజకీయాలు చేశాం. ప్రజలకు తోడుగా ఉండేలా, వారికి మద్దతుగా పోరాటం చేసే కార్యక్రమాలు చేస్తాం. మనకి వచ్చిన సంఖ్యాబలం కూడా చాలా తక్కువే. స్పీకర్ పదవి తీసుకునే వ్యక్తి సిగ్గులేకుండా మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జగన్ ఓడిపోయాడు.. ఇంకా చావలేదు అని ఒకరు అంటారు. మరొకరు చచ్చే వరకు జగన్‌ను కొట్టండని అంటారు. ఇలాంటి వ్యక్తి రేపు స్పీకర్ అవుతారట. మనం ఇలాంటి కౌరవ సామ్రాజ్యం లోకి వెళ్లబోతున్నాం. అసెంబ్లీలో మనం ఏదో చేస్తామనే నమ్మకం మాత్రం నాకు లేదు. మనం ప్రజలతో కలిసి పోరాటం చేసే కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతాయి. జగన్ పాలనలో కులం, మతం చూడలేదు.. ఏ పార్టీకి ఓటు వేశారో కూడా చూడలేదు. నేడు కేవలం వారి పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో కొడుతున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. అనేక గ్రామాలలో ఇదే విధంగా చేస్తున్నారంటే.. వారి పాపాలు పండే సమయం త్వరలోనే వస్తుంది' అని జగన్ అన్నారు. ఇకపోతే వైసీపీ నేతల విస్తృత స్థాయి భేటీలో పార్టీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ దాడుల్లో గాయపడిన వారిని ఆయన పరామర్శించనున్నట్లు సమాచారం. అలానే.. వైసీపీ ఓటమి బాధతో చనిపోయినవారి కుటుంబాలనూ పరామర్శించి.. ధైర్యం చెప్పనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. డిసెంబర్ లేదా జనవరి నుంచి జగన్ ఓదార్పు ఉండే అవకాశం సమాచారం. అలాగే ఘోర పరాజయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వైసీపీ భవిష్యత్ కార్యాచరణపై ఫోకస్ పెడుతోంది. ఇప్పటివరకు తన ఆఫీసుకు వచ్చిన నేతలతో ఓటమిపై విశ్లేషణ చేసిన జగన్.. తాజాగా ఇటీవలి ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు, పోటీచేసిన అభ్యర్థులతో కీలక సమావేశం నిర్వహించారు. శుక్రవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో.. ఆయా అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సెషన్స్‌లో ఎలా వ్యవహరించాలి, ప్రజా సమస్యలపై ఎలా పోరాడాలనే దానిపై వైసీపీ నేతలకు జగన్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీకి హాజరయ్యే విషయంలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ నేతలకు కొన్ని సంకేతాలు ఇచ్చారు. అసెంబ్లీలో ఏమీ చేయలేమని ప్రజలతో కలిసి పోరాటాలు చేయడమే మంచిదన్న అభిప్రాయాన్ని పార్టీ కార్యవర్గ సమావేశంలో వ్యాఖ్యానించారు. పాపాలు పండే కొద్దీ ప్రజలతో కలిసి, ప్రజలతో నిలబడి చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఊపందుకుంటున్నాయి. శిశుపాలుడి పాపాలు పండినట్టుగా ఇప్పటికే చంద్రబాబు పాపాలు పండుతూనే ఉన్నాయన్నారు. ప్రజల మధ్యకి గౌరవంగా వెళ్లగలుగుతామని.. కాలం గడుస్తున్న కొద్దీ మన పట్ల అభిమానం వ్యక్తమవుతుందని చెప్పుకొచ్చారు. మళ్లీ మనం రికార్డు మెజార్టీలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోసపోతున్నవారికి మనం అండగా నిలవాలి. మనకార్యకర్తలకు మనం తోడుగా ఉండాలి. ఎప్పుడూ చూడని విధంగా కార్యకర్తలమీద, సానుభూతి పరులమీద దాడులు చేస్తున్నారు. కొన్ని చోట్ల అవమానాలు, ఆస్తుల నష్టాలు చేస్తున్నారు. వీళ్లందరికీ కూడా భరోసా ఇవ్వాలని పార్టీ నేతల్ని కోరారు. అసెంబ్లీలో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాకపోవడంతో అసెంబ్లీకి వెళ్లే విషయంలో జగన్ ఆలోచిస్తున్నారు. గత అసెంబ్లీలో వైసీపీ సభ్యులు టీడీపీ సభ్యుల్ని తీవ్రంగా అవమానించిన ఘటనలు చోటు చేసుకున్నాయి. కొన్ని సార్లు దాడుల ఘటనలు కూడా జరిగాయి. పార్టీ అధినేత చంద్రబాబును అవమానించంతో ఇది కౌరవ సభ అని ఆరోపించి.. మళ్లీ సీఎంగానే సభలో అడుగుపెడతానని సవాల్ చేసి వెళ్లారు. ఇప్పుడు సీఎంగానే ఆయన సభలో అడుగుపెట్టనున్నారు. అయితే జగన్ కు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయింది. పదకొండు మంది మాత్రమే ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలను పట్టించుకోరని జగన్ ను అవమానించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. అందుకే జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల్లోనే ఉండి పోరాడాలని అనుకుంటున్నారు. ఓ ఏడాది తర్వాత ప్రజల్లోకి వెళ్తే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే అసెంబ్లీలో ఈ సారి వైసీపీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం ఉండే అవకాశం తక్కువగా ఉందని భావిస్తున్నారు. కాగా వైసీపీ విస్తృతస్థాయి సమావేశానికి పలువురు నేతలు హాజరుకాలేకపోయారు. బెంగళూరు`విజయవాడ విమానం రద్దుతో హాజరుకాలేకపోతున్నట్లు పలువురు నేతలు పార్టీ ఆఫీస్‌కు సమాచారం ఇచ్చారు. ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వెంకటేగౌడ్, చెవిరెడ్డి భాస్కరెడ్డి, మోహిత్‌రెడ్డి, బుర్రా మధుసూదన్, విక్రమ్, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన దీపిక, ఎంపీ అభ్యర్దిగా పోటీ చేసిన రెడ్డప్ప వంటి నేతలు మీటింగ్‌కు హాజరు కాలేకపోయారు.

# సిఎం చంద్రబాబు సొంత టీమ్ రెడీ

**పలు కీలక స్థానాల్లోకి అనుభవజ్ఞులైన అధికారులు**

**పాలనలో ఇక తనదైన మార్కు చూపేలా చర్యలు**

**డిజిపిగా ద్వారకాతిరుమల రావు నియామకం**

అమరావతి:


అధికారుల బదిలీతలో సిఎం చంద్రబాబు నాయుడు తనకు అనుకూలమైన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. పాలనలో చెప్పిన పనులు చేసే అధికారులే కాకుండా నిజాయితీగా పనిచేయడం కూడా ముఖ్యమే. అందుకే చంద్రబాబు తనకు నమ్మకస్థులైన వారిని ఎంచుకుంటారు. ఇప్పుడు అధికారంలోకి రావడంతో ఆయన గతంలో పనిచేసిన కొందరు అధికారులను పక్కన పెట్టారు. అలాగే పలువురు అంగటకాగిన వారిని దూరం పెట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలక అధికారులను బదిలీ చేశారు. గత ప్రభుత్వానికి సన్నిహితంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు అధికారులపై బదిలీ వేటు పడిరది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ బుధవారం జారీ చేసిన జిఓలో ఆ అధికారులకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జాబితాలో పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్, ఎక్సైజ్‌లో ఉన్న రజత్ భార్గవ ఉన్నారు. రాజధాని అమరావతిని దెబ్బతియ్యడం లోనూ, విశాఖలో టూరిజం భవనాలను సిఎంకు కేటాయించవచ్చంటూ నివేదికను రూపొందించడం లోనూ శ్రీలక్ష్మి చురుకైప పాత్ర నిర్వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల సూచనల మేరకు ఉపాధ్యాయులపై పెద్దఎత్తున వేధింపు చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ప్రవీణ్‌ప్రకాశ్‌పై ఉన్నాయి. పెద్దఎత్తున సస్పెన్షన్లకు దిగడంతో పాటు, వైన్‌షాపుల మందు కాపలాకు కూడా ఆయన ఉపాధ్యాయులను వినియోగించారు. ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతిని అడ్డుకోకపోవడంతో పాటు, సహకరించారన్న ఆరోపణ కూడా రజిత్ భార్గవ్‌పై ఉంది. దీంతో ఈ ముగ్గురికి తాజాగా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఎన్నికల సమయం లో పెన్షన్‌కోసం వృద్దులను సిఎస్‌తో పాటు, సెర్ప్ సిఇఓ మురళీధర్‌రెడ్డి కూడా ఉద్దేశ్యపూర్వకంగా తీవ్ర ఇబ్బందులు పాల్జేశారన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు కూడా పోస్టింగ్ ఇవ్వలేదు పేదలకు ఇళ్ల పేరుతో సిఆర్‌డిఏ మాస్టర్ ప్లాన్ మార్పులో కీలకంగా వ్యవహరించిన వివేక్‌యాదవ్‌ను కూడా జిఏడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్లాన్ మార్పు విషయంలో రైతులు కోర్టుకు వెళ్లారనే ఉద్దేశంతో అభ్యంతరాలకు కూడా సరైన సమయం ఇవ్వకుండా చేశారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. అదే సమయంలో గత టిడిపి ప్రభుత్వంలో సమర్థవంతంగా వ్యవహరించిన అధికారులకు మరలా ప్రాధాన్యత కలిగిన పోస్టింగులు ఇచ్చారు. 2019 వరకూ పోలవరం ప్రాజెక్టు పనుల్లో చురుకుగా వ్యవహరిం చిన కాటంనేని భాస్కర్‌ను తీసుకొచ్చి కీలకమైన సిఆర్‌డిఏ కమిషనర్‌గా నియమించారు. గతంలో సిఎంకు సెక్రటరీగా వ్యవహరించిన పి.ఎస్.ప్రద్యుమ్నను మరలా సిఎం కార్యదర్శిగా నియమించారు.డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాను రాష్ట్రప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేసింది. కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును నియమించింది. ఈ మేరకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. వాస్తవానికి చంద్రబాబు సీఎం కాగానే.. ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమిస్తారని అంతా భావించారు. ఎన్నికల సమయంలో నాటి డీజీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని ఈసీ తొలగించి హరీశ్‌కుమార్ గుప్తాను నియమించింది. ఆయననే కొనసాగించాలని కొత్త ప్రభుత్వం కూడా భావించింది. సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా జరిగిన గందరగోళం ఆయనకు ప్రతికూలంగా మారింది.ఆ రోజున ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. గన్నవరం విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్వాగతం పలికి.. తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పదవీప్రమాణం చేయించాల్సిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. ఆయన కాన్వాయ్ దాదాపు 40 నిమిషాలు నిలిచిపోయింది. దీంతో ఆయన ప్రధాని మోదీ స్వాగత కార్యక్రమానికి రాలేకపోయారు. ఆ రోజు ట్రాఫిక్ నియంత్రణలో విషయంలో డీజీపీ గుప్తా పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. చివరికి ఆయనే స్వయంగా రంగంలోకి దిగి గవర్నర్ కాన్వాయ్‌కు ట్రాఫిక్ క్లియర్ చేయాల్సి వచ్చింది. ఈ మొత్తం వ్యవహారంపై ప్రధాని మోదీ కూడా అసహనం వ్యక్తం చేశారు. చివరకు తిరుగు ప్రయాణ సమయంలో తనకు వీడ్కోలు పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి ఎవరు రావద్దని ఒక్కరే వెళ్లిపోయారు. అప్పుడే గుప్తాపై బదిలీ వేటు పడుతుందని అనుకున్నారు. కానీ ప్రభుత్వం కొన్నాళ్లు ఆగి బదిలీ చేసింది. ఇప్పుడు ఆయన స్థానంలో సమర్థుడు, నిజాయితీపరుడిగా పేరున్న 1989 బ్యాచ్‌కు చెందిన ద్వారకా తిరుమలరావును నియమించింది. ద్వారకా తిరుమల రావు ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో కీలక పోస్టుల్లో పనిచేశారు. నిబద్ధత కలిగిన పోలీసు అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. సాధారణంగా డీజీపీని సెలెక్షన్ కమిటీ ఎంపిక చేస్తుంది. ప్రస్తుతం సమయం లేకపోవడంతో ప్రభుత్వం నియమించింది. నేరుగా డీజీపీ పోస్టు ఇవ్వకుండా డీజీపీ (కో`ఆర్డినేషన్) పోస్టులో నియమించింది. ఆ స్థానంలో ఉండి ఆయన డీజీపీగా అదనపు బాధ్యతలు




నిర్వహిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొంది. గుప్తాకు కూడా కీలకమైన హోం శాఖ ముఖ్య కార్యదర్శి బాధ్యత అప్పగించింది. సామాన్య కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి.. జాతీయస్థాయిలో సివిల్స్‌కు ఎంపికైన ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావు. ఇప్పుడు డీజీపీగా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తమవుతోంది. తిరుమలరావు గుంటూరు వాసి. దేవాపురంలో జన్మించారు. తండ్రి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అధికారిగా పనిచేశారు. వారికి ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. తిరుమలరావు కృష్ణ నగర్‌లోని మున్సిపల్ స్కూల్లో ఐదో తరగతి వరకు, తర్వాత లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. కొంత కాలం గుంటూరు టీజేపీస్ కళాశాలలో మేథమేటిక్స్ లెక్చరర్‌గా పని చేశారు. సెంట్రల్ యూనివర్సిటీలో మేథ్స్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించారు. 1989లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. తిరుమల రావు భార్య వైద్య విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. తిరుమలరావు చెన్నె సీబీఐలో కొంతకాలం పనిచేశారు. గుంటూరులో చిన్ననాటి నుంచి తనతో కలిసి చదువుకున్న స్నేహితులతో ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయి.

# పత్రాల కోసం పాట్లు..!

- తహసీల్దార్ ఆఫీసుల్లో అధికారుల ఇష్టారాజ్యం
- డిటీ నిర్వాకం వల్లనే నిర్లక్ష్యం ఆలస్యమవుతున్న సర్టిఫికెట్లు
- దరఖాస్తు చేసుకున్న వ్యక్తులే రావాలని కోరుచున్న అధికారి, అందులో మతలబు ఏమిటి?
- ఇబ్బబంది పడుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు



**కేసముద్రం, జూన్ 20 (నినాదం న్యూస్) :** కేసముద్రం మండలములో రెవెన్యూ కార్యకలాపాలు అధ్వానంగా మారాయి, కొందరు అదికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా కులం, ఆదాయం, నివాసం,నాన్ క్రీమీలేయర్, తదితర ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. దరఖాస్తు చేసుకున్న తర్వాత రోజుల తరబడి పెండింగ్ పెడుతుండడంతో కార్యాలయాల చుట్టూ తిరగలేక చాలా మంది అవస్థలు పడుతున్నారు. ఒక అధికారి స్వయంగా అర్జిదారుడునే తనని కలవాలని కోరడంలో మతలబు ఏమిటి అని ప్రజలు వాపోతున్నారు. కాలేజీల్లో అడ్మిషన్లకు, ఉద్యోగాలకు చేసుకునే దరఖాస్తులకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందకపోతుండడంతో విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పత్రాలకు సంబంధించిన రశీదులను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. నిర్ణీత గడువు లోగా పత్రాలు రాకపోవడంతో ఆయా నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది

**అమలుకు నోచుకోని సెటిజన్ చార్టర్:**

మీ సేవలో దరఖాస్తు చేసుకున్న వివిధ రకాల సర్టిఫికెట్లు నిర్ణీత గడువులోగా జారీ చేయాలని కొన్నేళ్ల క్రితం సిటిజన్ చార్టర్ను అమలులోకి తీసు కొచ్చారు. ఉదాహరణకు ఆదాయం సర్టిఫికెట్ ను 7 రోజు ల్లోగా ఇవ్వాలని, కులు, నివాస ధ్రువీకరణ పత్రాలను 15 రోజుల్లోగా, నాన్ క్రిమిలేయర్, వెనకబడిన తరగతులకు ఇచ్చే (ఓబీసీ) సర్టిఫికెట్ ను 30 రోజుల్లోగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అందజేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చారు. వీటితోపాటు మరికొన్నింటి కి కూడా నిర్ణీత కాలవ్యవ ధిలో ఇవ్వాలనే నిబంధనలున్నాయి. అయితే, కేసముద్రం మండలములో సిటిజన్ చార్టర్ ను అమలు చేయడం లేదు. ఆదాయం సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకున్న 10 రోజుల వరకు వస్తుండగా, కులం నివాసము, నాన్ క్రీమీ లేయర్ వంటి పత్రాలను కాలపరిమితి దాటిన తర్వాత అందజేస్తున్నట్లు తెలుస్తోంది. సర్టిఫికెట్లు విష యంలో చాలా రోజుల తరబడి జాప్యం జరుగుతున్న పరిస్థితి కనిపిస్తుంది. సాధారణ పౌరులను రోజుల తరబడి తిప్పించుకుంటున్న అధికారులు పైరవీకారులకు మాత్రం పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న తర్వాత పైరవీకారుడి వద్దకు వెళ్లి ఎంతో కొంత డబ్బులు చెల్లిస్తే, కేవలం రెండు, మూడు రోజుల్లోనే ఆయా సర్టిపికెట్లు వస్తున్నట్లు తెలుస్తోంది. కులము, నివాసం, నాన్ క్రిమిలేయర్ కళ్యాణ షాదీ ముబారక్, ఆసరా పింఛన్ లాంటి దరఖాస్తులను రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించిన తర్వాత తహశీల్దార్లు ఆమోదిస్తారు. అయితే ఇక్కడ మండలం లోని అధికారులకు కార్యాలయాల్లో పని భారం పెరగడం తో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పీల్డ్ విజిట్ పేరుతో సర్టిపికెట్ల పరిశీలనను గాలికి వదిలేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సర్టిపికెట్ల జారీలో ఆలస్యం ఎందుకు? అని అడిగితే టైం పడుతోంది, మాకు వేరే పని లేదా అంటూ కొందరు అధికారులు దబాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ధర్నాలు చేసిన మారని పరిస్థితి:**

గతంలో సర్టిఫికెట్లు ఆలస్యంగా ఇస్తున్నారని ప్రజలు ధర్నాలు కూడా చేశారు అయినా సర్టిఫికెట్లు జారీ చేయడం లో ఆలస్యం అలసత్వం వల్ల జరుగుతుంది అని ప్రజలు వాపోతున్నారు. కొందరు రైతులకు తమ వ్యవసాయ లోన్ ల కొరకు పహాని లు అవసరం వుంటుంది. అలాంటి పహనీ ల కొరకు దరఖాస్తు చేసుకునే రైతులు చాల ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులకు అంతో ఇంతో చెల్లించుకుంటేనే పోలియో పహానీలు వచ్చే పరిస్థితి ఉంది.

**క్షేత్ర స్థాయిలో విఆర్ఓలు లేక పోవటం కూడా ఒక కారణం:**

ప్రతి గ్రామంలో ఎవరిది ఏ కులం, వారి ఆదాయం ఎంత, వారి భూములు ఎక్కడ ఉన్నాయి, అనే విషయం ఆ రోజులలో గ్రామ రెవెన్యూ అధికారికి ఒక అవగాహన ఉండేది, కానీ ఇప్పుడు విఆర్ ఓ వ్యవస్థ తీసివేయటం వలన కూడా సర్టిఫికేట్ల జాప్యానికి ఒక కారణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యార్థులను, రైతులను, ఇబ్బంది పెట్టకుండా ఆయా సర్టిఫికెట్లు జారి చేస్తారని ఆశిద్దాం..

**ఫిలటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్**
CIN: L51491TG1994PLC017158
నమోదిత కార్యాలయం: డి.నెం. 1-80-40-ఎస్పి-58-65, శిల్పా హోమ్స్ లేఅవుట్, గచ్చిబౌలి, కె.వి.రంగారెడ్డి, శేరిలింగంపల్లి, తెలంగాణ- 500032

**అసాధారణ వార్షిక సమావేశం యొక్క నోటీస్, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారము**

1. ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా EGM నోటీస్‌లో పేర్కొన్న వ్యాపార లావాదేవీలు చేయుటకు వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు ఇతర ఆడియో-విజువల్ విధానాలు (VC) ద్వారా కంపెనీ యొక్క అసాధారణ వార్షిక సమావేశం (EGM) 15 జూలై, 2024 సోమవారం రోజున ఉ.11.00 గం.లకు నిర్వహించబడును.

2. సర్క్యులర్ నెం. 14/2020 తేది: ఏప్రిల్ 08, 2020 మరియు సర్క్యులర్ నెం. 17/2020 తేది: ఏప్రిల్ 13, 2020, 22/2020 తేది: జూన్ 15, 2020, 33/2020 తేది: సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది: డిసెంబర్ 31, 2020, 10/2021 తేది: జూన్ 23, 2021 మరియు 20/2021 తేది: డిసెంబర్ 08, 2021 మరియు 11/2022 తేది: డిసెంబర్ 28, 2022 (ఇకమీదట MCA సర్క్యులర్స్‌గా రెఫర్ చేయబడును) మరియు SEBI సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 తేది: మే 12, 2020 మరియు SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 తేది: జనవరి 15, 2021కి సంబంధించి సర్క్యులర్ నెం. 11/2022 తేది: డిసెంబర్ 28, 2022, 20/2020 తేది: మే 05, 2020తో చదువబడు MCA జనరల్ సర్క్యులర్ నెం. 02/2021 తేది: జనవరి 13, 2021తో చదువబడు కంపెనీ చట్టము, 2013లోని వర్తించు నిబంధలను అనుసరించి VC/OAVM ద్వారా EGM తెలియజేయబడును. EGM కొరకు భౌతిక సభ్యుల యొక్క భౌతిక హాజరు అవసరము లేదు. VC/OAVM ద్వారా EGM వద్ద హాజరు కావాలనుకునే సభ్యులు EGM నోటీస్‌లో పేర్కొనబడిన విధానమును అనుసరించటం ద్వారా EGMలో హాజరు కావచ్చును.

3. పైన తెలిపిన సర్క్యులర్స్ ప్రకారం EGM యొక్క నోటీస్ యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు కంపెనీ, రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదైన ఇ-మెయిల్ ఐడిలు కలిగిన వాటాదారులందరికి పంపబడును మరియు ప్రక్రియ 20.06.2024న ముగిసినది. కావున EGM నోటీస్ యొక్క భౌతిక కాపీలు పంపబడలేదు. డాక్యుమెంట్లు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.filatexfashions.co.in పై లభ్యమగును మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా BSE లిమిటెడ్ www.bseindia.com, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com వెబ్‌సైట్ నుండి కూడా యాక్సెస్ చేసుకొనవచ్చును.

4. CDSL ఇ-ఓటింగ్ విధానముల ద్వారా VC/OAVM ద్వారా EGMలో హాజరు అయ్యే సదుపాయము వాటాదారులకు ఏర్పాటు చేయబడినది. వాటాదారులు రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్స్‌ను ఉపయోగిస్తూ లాగిన్ అయ్యి షేర్‌హోల్డర్స్/మెంబర్స్ క్రింద https://www.evotingindia.com వద్ద వాటిని యాక్సెస్ చేయవచ్చును. VC/OAVM కొరకు లింక్ కంపెనీ చూపించిన EVSNలో లాగిన్ అయ్యి షేర్‌హోల్డర్స్ మెంబర్స్‌లో లభ్యమగును.

5. కాలానుగతముగా సవరించిన విధముగా కంపెనీలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్)లోని రూల్ 20తో చదువబడు కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 108 క్రింద కోరిన విధముగా కంపెనీ యొక్క వాటాదారులకు ఇ-ఓటింగ్ సదుపాయము ఏర్పాటు చేయుటకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క సర్వీసులను కంపెనీ నియమించినారు. కటాఫ్ తేది అనగా 08.07.2024 నాటికి డీమెటీరియలైజ్డ్ రూపములో ఉన్న వాటాలు కలిగిన సభ్యులు CDSL (రిమోట్ ఇ-ఓటింగ్) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా EGM యొక్క నోటీస్‌లో పేర్కొన్న వ్యాపారము పై ఎలక్ట్రానిక్ పద్ధతిలో వారి ఓట్లు వేయవచ్చును.

6. సభ్యులకు తెలియజేయునది ఏమనగా:

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానాల ద్వారా EGM నోటీస్‌లో పేర్కొన్న వ్యాపార లావాదేవీలను చేయవచ్చును.

బి) రిమోట్ ఇ-ఓటింగ్ 12.07.2024న (ఉ.9.00 గం.లు IST)కు ప్రారంభమై, 14.07.2024 (సా.5.00 గం.లు IST)కు ముగియబడును). సభ్యులు తీర్మానముపై ఒకసారి ఓటు వేసిన తరువాత తదుపరిగా దానిని మార్చుటకు సభ్యులు అనుమతించబడరు.

సి) EGM వద్ద ఇ-ఓటింగ్ విధానాల ద్వారా ఓటు వేయుటకు అర్హతను నిర్ణయించుట కొరకు కటాఫ్ తేది అదే విధముగా EGM వద్ద ఇ-ఓటింగ్ తేది 08.07.2024.

డి) రిమోట్ ఇ-ఓటింగ్ విధానము 14.07.2024న సా.5.00 గం.లు IST తర్వాత ప్రదర్శించబడును మరియు సదరు తేది మరియు సమయం దాటిన తరువాత అనుమతించడదు.

ఇ) కటాఫ్ తేది నాటికి షేర్లు కలిగి ఉన్న మరియు నోటీసు పంపిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడు అయిన వారు మరియు కంపెనీ యొక్క వాటాలు పొందిన ఎవరేని వ్యక్తి కంపెనీ RTA అనగా లింక్ ఇంటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వద్ద అభ్యర్ధనను పంపడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే అతను/అమె రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు CDSL వద్ద ఇంతకముందే నమోదైనట్లయితే అప్పుడు అతను/అమె ఓటు వేయుటకు ప్రస్తుతమున్న అతని/ఆమె యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చును.

ఎఫ్) ఇ-ఓటింగ్ కొరకు సదుపాయం EGM సమయములో కూడా లభ్యమగును మరియు VC సదుపాయం ద్వారా EGMలో హాజరైన సభ్యులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానము పై వారి ఓటు వేయని వారు మరియు లేదా ఇతరత్ర అవిధముగా చేయుట నుండి నిషేధించబడని వారు EGM వద్ద ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఓటు వేయుటకు అర్హత కలిగి ఉంటారు. EGMకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్లు వేయని సభ్యులు కూడా EGMలో పాల్గొనవచ్చును, కానీ మరలా వారి ఓట్లు వేయుటకు అనుమతించబడరు.

జి) డీమెటీరియలైజ్డ్ విధానములో వాటాలు కలిగి ఉన్న సభ్యులు మరియు తమ ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకోని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ పద్ధతి EGM యొక్క నోటీస్‌లో ఏర్పాటు చేయబడును.

హెచ్) సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు కానీ సభ్యులు VC ద్వారా EGM పై పాల్గొనుటకు సూచనలు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సూచనలు, EGM నోటీస్ యొక్క కాపీలను తీసుకొనుటకు కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, లింక్ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వద్ద వారి ఇ-మెయిల్ చిరునామాలను అప్‌డేట్ చేసుకోవల్సిందిగా కోరబడుతున్నారు.

ఐ) మీకు ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదేని విచారణలు లేదా ఇబ్బందులు ఏవైనా ఉంటే, మీరు www.evotingindia.com వద్ద హెల్ప్ సెక్షన్ క్రింద లభ్యమగు తరచుగా అడిగే ప్రశ్నలు (*FAQS*) మరియు ఇ-ఓటింగ్ విధానమును రిఫెర్ చేయవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇ-మెయిల్ వ్రాయవచ్చును లేదా 040-27638111, 27634445 పై కాల్ చేయవచ్చును లేదా శ్రీ చింతల శ్రీనివాసరావు, కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్, డి.నెం. 1-80-40-ఎస్పి-58-65, శిల్పా హోమ్ లేఅవుట్, గచ్చిబౌలి, కె.వి.రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ- 500032, ఇ-మెయిల్ ఐడి: unisox@yahoo.com మరియు csfilatexfashions@gmail.com, ఫోన్: +91 40-49502180 పై సంప్రదించవచ్చును.

జె) కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లు నిష్పక్షపాతముగా మరియు పారదర్శకముగా EGM వద్ద ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ప్రక్రియను పరిశీలించుటకు స్క్రూటినైజర్‌గా మెస్సర్స్ మనోజ్ ప్రకాష్ & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ నియమించబడినారు. స్క్రూటినైజర్ నివేదికతో పాటు ప్రకటించబడిన ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేయబడును మరియు EGM ముగిసినప్పటి నుండి 48 గం.లలోగా కంపెనీ వెబ్‌సైట్ www.filatexfashions.co.inపై కూడా ప్రదర్శించబడును.

ఫిలటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్ తరఫున
సం/-
చింతల శ్రీనివాసరావు
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07.06.2024

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ



**మల్యాల, జూన్ 20 (నినాదం న్యూస్)** మల్యాల మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఎంపీపీ ఆగంతపు రవళి వంశీ ధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అందుబాటులో లేకపోవడంతో ఐసిడిఎస్ సిడిపిఓ కు ఈ విషయమై ఫోన్ చేశారు. దీంతో సూపర్వైజర్ రాజశ్రీ అంగన్వాడి కేంద్రానికి చేరుకొని అంగన్వాడీ టీచర్ లాంగ్ లీవ్ లో ఉన్నదని, ఇన్చార్జి తో సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, పసిపిల్లలకు ,గర్భిణులకు పౌష్టికాహారం సకాలంలో అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవే ర్చాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో తక్కువ పరిమాణంలో ఉన్న కోడిగుడ్లను పరిశీలించిన ఎంపీపీ ఆ విషయమై సూపర్వైజర్ను ప్రశ్నించారు.

## వరంగల్, ఖమ్మం రీజియన్లకు నూతన రీజనల్ మేనేజర్ల నియామకం

**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్, ఖమ్మం రీజియన్ల నూతన రీజనల్ మేనేజర్లు**



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్, ఖమ్మం రీజియన్ల నూతన రీజనల్ మేనేజర్లు వరంగల్ ఖమ్మం రీజియన్లకు నూతన రీజనల్ మేనేజర్లుగా నియమితులైన డి. విజయభాను ఎ సరిరాం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి, వినోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాల యంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదోన్నతిపై వచ్చిన వారిద్దరినీ అభినందించారు.డి. విజయభాను గతంలో చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఆపరేషన్స్‌గా సరిరాం రంగారెడ్డి రీజయన్లో డిప్యూటీ రీజనల్ మేనేజర్ మెకానికల్‌గా పనిచేశారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ మందులు పంపిణీ



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్):** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ చేసిన జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. ఈ సందర్భంగా దేశిని స్వప్న మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు అందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని చురుకుగా చదువుకోవాలని మంచి విటమిన్స్ ఫ్రూట్స్ తినాలని వారు ఉండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండాలని స్కూల్లో కూడా స్కూల్ యజమాన్యం పరిశుభ్రంగా చూసుకోవాలని స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో డాక్టర్ చందన మెడికల్ ఆఫీసర్. ఆర్ శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. రత్నకుమారి సూపర్వైజర్. డి రజిత ఏఎన్ఎం. ఆశ వర్కర్స్ మరియు కాకతీయ ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి

**ఒకటవ డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్**



**కరీంనగర్, జూన్ (నినాదం న్యూస్):** ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నలిపురుగుల నివారణ మాత్రలు వేసుకో వాలని ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం తీగల గుట్టపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇట్టి టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక 1వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. మాట్లాడుతూ నలి పురుగుల ద్వారా పిల్లల్లో శారీరకా ఎదుగుదల ఉండదని , వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుం దన్నారు. పిల్లలు శారీరకంగా బలంగా ఉన్నప్పుడే చదువుల్లో, ఇతరత్రా అన్ని విషయాల్లోరాణించగలు గుతారన్నారు. ప్రతి ఏటా రెండుసార్లు ప్రభుత్వ పరంగా చేపడుతున్న నలిపురుగుల నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలకు నలి పురుగుల నివారణ మాత్రలను వేయించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర వైద్యులు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయురాలు , ఏఎన్ఎం , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అదనపు బృందాలు


***ధరణి సమస్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష***



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 20( నినాదం):** పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి ఆయన సమీక్షించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల సంఖ్యాక అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరణి దరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని కలెక్టర్ సూచిం చారు. జిల్లాలో ప్రభుత్వ భూములకు ధరణిలో పూర్తిస్థాయి సంరక్షణ కలిగించేలా ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. మండలాల్లో ఇకనుంచి ఎక్కడ అక్రమ ఇసుక రవాణా జరగడానికి వీలులేదన్నారు. అరిక ట్టేందుకు తహసీల్దారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, హనుమా నాయక్, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వారంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - నెలాఖరులోగా ఏకరూప దుస్తుల కుట్టు పనులు పూర్తికి ఆదేశం**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్20 (నినాదం):** పాఠశాలల్లో అసంపూర్తి దశలో ఉన్న పనులను వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీ హర్ష స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో అమ్మ ఆదర్శ పాఠ శాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురో గతి, పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనుల పై సమీక్షించారు. జిల్లాలో ఉన్న 535 ప్రభుత్వ పాఠశా లల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి 453 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసా మని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పనులు పూర్తి చేసిన 453 పాఠశాలలను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిష నర్లు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. నాణ్యతను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తయినట్లు ఎంపీడీవోలు సర్టిఫికెట్ జారీ చేసిన తర్వాత పెండింగ్ బిల్లులు చెల్లించడం జరుగుతుం దని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు రెండవ జత ఏక రూప దుస్తుల బట్టలను మండలాల వారీగా అందించామని, జూన్ నెలాఖరు నాటికి కుట్టు పనుల పూర్తి చేయాలని కలెక్టర్ ఆదే శించారు. శుక్రవారం నుంచి మండలాల్లో 'బట్టల కట్టింగ్ ప్రారంభించి 3 రోజుల లో పూర్తి చేయాల న్నారు. జిల్లాలోని ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్‌లు ఏకరూప దుస్తుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీటి సర ఫరా సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. అవ సరమైన మేర అదనపు లాగ్ ఇన్‌లను తీసుకుని సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఈవో మాధవి, సీపీవో గంప రవీందర్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, జడ్పీ సీఈవో నరేందర్, మున్సిపల్ కమీషనర్‌లు, మండల విద్యాశాఖ అధికారులు, ఇంజనీర్‌లు, పాల్గొన్నారు.

## నేడు ఇల్లంతకుంటకు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాక

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్)** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఇల్లంతకుంట కు వస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి బిజెపి శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని ఆయనకు స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ గల్లి లీడర్ నుండి ఢిల్లీ లీడర్‌గా ఎదిగి ప్రజాసేవే పరమావధిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించే కరీంనగర్ గడ్డ ముద్దుబిడ్డ బండి సంజయ్ కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అపర అయోధ్యగా పేరుగాంచిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారని ఆయన తెలిపారు. బండి సంజయ్ ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా నిలబడిన సమయంలో ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని మాట ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ సీతారాముల ఆశీస్సులతో బండి సంజయ్ సుమారు రెండు లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొంది కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఇచ్చిన మాట ప్రకారం ఆ స్వామి వారిని దర్శించుకోవడం కోసం నేడు ఇల్లంతకుంటకు వస్తున్నాడని కాబట్టి నియోజకవర్గం లోని బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ భారీ ఎత్తున ఆయనకు స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బండి సంజయ్ వస్తున్న సందర్భంగా బిజెపి నాయకులు భారీ ఎత్తున స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి వారి కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేస్తూ ఏర్పాటు చేస్తున్నారు.

## భూ కబ్జాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని వినతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలం రాంపూర్ శివారు గ్రామంలో ఉన్న చెరువు శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయని స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గురువారం జిల్లా కలెక్టర్‌కు పలువురు రైతులు వినతి పత్రం అందజేశారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనకు స్థానికంగా నెలకొన్న భూ కబ్జాల పరిస్థితులపై వివరించారు.దాదాపు15ఎకరాల చెరువు శిఖం భూమిలో మట్టి నింపి అక్రమార్కులు చెరువులను యదేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారని తెలిపారు.ఈ భూ కబ్జాల వలన తమ పంట పొలాలకు నీరందడం లేదని, దీంతో పంటలు పండక తాము తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. ఈ చెరువు శిఖం భూమి కబ్జాల విషయంపై పలు మార్లు స్థానిక ఎంపిడిఓ,తహసీల్దార్,ఆర్డిఓ,ఇరిగేషన్ శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు స్పందించడం లేదని ఆరోపించారు.శిఖం భూములు కబ్జా విషయమై సకాలంలో స్పందించని సంబంధిత అధికారులపై సైతం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు పత్తిపాక మల్లేష్,ఎంబడి శంకర్, సత్తయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, P. Shaik Gouse, S/o. Patan Bude. R/o. Wadapally Village, Miryalaguda Mandal, Nalgonda District. (T. G) 508 355. Have changed my name as **Pathan Gous Rabbani.** S/o. Patan Bude (new name).

**IN THE COURT OF THE HON'BLEIV ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY, AT; L.B.NAGAR**

O.S.NO: 246 OF 2024

**BETWEEN**

1)Sri.BairaYellaiah, S/O Late BairaRajaiah, Aged about 55 years, occupation: Business, R/o H.No: 20-32/5, Kodandaram Nagar, P& T Colony, Dilsukh Nagar, Saroor Nagar, Hyderarabad -500060.

2)Smt.lakshmiChedimilla W/O KanakaiahChedimilla, D/o Late BairaRajaiah, Aged about 47 years, occupation: Housewife, R/o H.No: 8-16-51/2, Mythri Nagar, Chintalkunta, L.B.Nagar, Rangareddy District -500074.

3)Smt.A.Anitha W/O AgarolluRajaiah, D/o Late BairaRajaiah, Aged about 53 years, occupation: Housewife, R/o H.No: 3-15-752, Trimulgherry, kantaBasthi, Secunderabad -500015.

4)Smt.S.Renuka W/O Sammu Shanker, D/o Late BairaRajaiah, Aged about 47 years, occupation: Housewife, R/o H.No:12-83, Kodandaram Nagar, P& T Colony, DilsukhNagar,Saroor Nagar, Hyderarabad -500060.

5)Sri.BairaSrinivas, S/O Late BairaRajaiah, Aged about 46 years, occupation: Business, R/o Plot.No: 39, Sowbhagya Nagar Colony, Chintalkunta, L.B.Nagar, Hyderarabad -500074.

(Plaintiff No.2,3,4,5 were representing through their GPA holder who is the Plaintiff No.1 Herein)

....Plaintiffs

AND

1)The MandalThasildarSaroor Nagar Mandal, Ranga Reddy District.
2)All Concerned

.....Defendants

To
All Concerned,

The above named plaintiffs filed the said suit for Declaration of Legal Heirs. If anybody having any objection for granting of relief as prayed in the plaint. May appear before this Hon'ble court on 15-07-2024 at 10.30 AM by personally or through advocate. Otherwise this Hon'ble court decides the case in the absence.

**By the order of the Hon'ble Court**

Sri P.VenkannaGoud,
Advocate
# H.No.22-115/C,
Saraswathi Nagar,
Saroor Nagar,
Hyderabad-500060.
M No.8074286636

# సంపాదకీయం

## ఆరోగ్య ప్రక్రియ మన యోగా !

మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కద లికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానం. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతరమైన శ్వాస పక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యంఏర్పడుతుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు,శ్వాసపక్రియ , యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి.దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునే వారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వ యసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసు కున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. ఇంకొందరికి ఇతరులతో మసలుకొనా విధానంలో మార్పులు వచ్చాయి. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుతమేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్న వారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారిరిక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడు లోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండిరటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్చతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం యొక్క మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమని కూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి.

# పాఠశాలల్లో యోగాకు ప్రణాళిక

### స్కూళ్లలో కరికులమ్‌లో చేర్చే యత్నాలు

### పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

న్యూఢిల్లీ: ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. క్రీడాంశాల్లో యోగగాను జోడిరచి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదుని చ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులకు గతంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాసనాలు, కరాటే, ఆటలు, ఆర్యోగం తదితర విషయలపై బోధన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేథస్సు ప్రశాంతత కోసం చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలని వివరించారు. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇచ్చారు. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని నిర్ణయించారు.. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని నిర్ణయించారు. క్రీడలతో పాటు అ0 `లథెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. వీటిపై ఇతర పాఠ్యాంశాల మాదిరి గానే సమ్మెటీవ్`1,2 పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిభావంతులైన వారిని ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో పాల్గొనేలా సిద్ధం చేస్తారు. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరవే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.



# ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం

### పిల్లల చదువు భారం తడిసి మోపెడు

### ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు

నిజామాబాద్:

ప్రైవేటు పాఠశాలల తీరుపై విద్యాశాఖ అధికారుల్లో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస వసతులు కరవైనా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫీజుల విషయంలో ఇప్పటికే విద్యార్థి సంఘాలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వాటి నియంత్రణ దిశగా కనీస చర్యలకు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడి ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో విద్యను వ్యాపారం చేసేలా పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దనే నిబంధనను ఉల్లంఘిస్తున్నా..చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు సహా ఇతర వ్యవహారాల్లోనూ పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కమీషన్లతో వ్యాపారం .. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా పుస్తక విక్రయ దుకాణాలతో ముందస్తు ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నాయి. కొన్ని ప్రైవేటు బడుల్లో ఫీజులుం కొనసాగుతోంది. వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నా నాణ్యమైన విద్య ముసుగులో అక్రమార్జనకు కొన్ని పాఠశాలలు తెరతీస్తున్నాయి. బడుల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దని.. ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశించినా జిల్లాలో ఆ వ్యవహారం బాహాటంగానే సాగుతోంది. కాసుల కక్కుర్తితో బడిలో వ్యాపారం నడుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారు చెప్పిన ఫీజును కాదనలేక.. పుస్తకాలను మరో చోట కొనలేక నానాతంటాలు పడుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలకే రెండువేల వరకు ఖర్చవుతోంది. ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు. వీటికితోడుగా రాత కోసం మరో 10 నోటు పుస్తకాలను కొనాల్సిందే. బడికి బస్సులోనే పంపాలి. ఇందుకోసం నెలకు రవాణా రుసుం కట్టాలి. పుస్తకాలకు డ్రెస్‌లకు మరో రెండు వేలు, బెల్టు, బ్యాగు, బూట్లు ఇతర నోటు పుస్తకాలకు మరో మూడువేలు వసూల చేస్తున్నారు. పిల్లలుఫలానా షాపులోనే ఇవన్నీ కొనే విధంగా రహస్య ఒప్పందాలు కొందరు కుదుర్చుకున్నట్లు సమాచారం. పుస్తక దుకాణాల వారే అధికంగా అన్ని పాఠశాలలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒక్కో పాఠశాల నుంచి సుమారు 400 నుంచి 1200 మంది పిల్లలు ఉంటున్నారు. ఇలా వారి సంఖ్యను బట్టి బడులకు కమిషన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలన్నీ అక్కడే కొనాలే నిబంధనను పెడుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారి చెప్పిన ధరలకే తీసుకోవాల్సి వస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు కోట్ల రూపాయల్లో లావాదేవీలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక్కో బడిలో ఒక్కో విధమైన ధరల్ని నిర్ణయించారు. తరగతుల వారీగా పాఠ్యపుస్తకాలతోపాటుగా నోటు పుస్తకాలను అమ్ముతున్నారు. ఏ ఒక్కటి తీసుకోకున్నా ఒప్పుకోవడం లేదు. సట్టణంలో ఒకటి రెండు బడులకు మినహాయిస్తే ఏ ఒక్క చోట విద్యార్థులు ఆడుకునేందుకు మైదానాలు లేవు. పైగా విద్యార్థులకు క్రీడల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఫీజు వసూలు చేస్తున్నారు. మైదానం సంగతేంటని.. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారంలో ఒక రోజు పట్టణశివారులో ఉన్న మైదానానికి పిల్లలను బస్సులో తీసుకెళ్తామనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

# మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్

### ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు

వరంగల్:



మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్ననాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్టాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

(ఆధ్యాత్మిక చింతన )

### కౌలు రైతులను ముంచుతున్న విధానాలు

ఏలూరు : దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిరదని కౌలు రైతు సంఘ నేతలు అన్నారు. బడా కంపెనీలకు లాభం చేకూర్చేందుకు వ్యవసాయ భూములు లాక్కుని రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో భూతాపం పెరిగిపోయి వాతావరణ సమతుల్యం దెబ్బతిన్నదన్నారు. వ్యవసాయరంగంపై అధ్యయనం చేసేందుకు 52 కమిషన్లు వేశారని, ఒక్క కమిటీ సిఫారసు కూడా అమలు చేయలేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల కారణంగా దేశంలో వ్యవసాయ రంగం కుదేలైందన్నారు. స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులను కూడా దిగుమతి చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయని వివరించారు. చంద్రబాబు హయాంలో నీటి తీరువా వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టారని అన్నారు. తెలిపారు. విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం, మార్కెట్ నియంత్రణ లేకపోవడం వంటివి ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయన్నారు.



## నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలి

**-సీపీఎం పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం కృపాసాగర్ డిమాండ్**



**మల్కాజిగిరి, జూన్ 20(నినాదం న్యూస్):**
మెడిసిన్ చదివి డాక్టర్ కావాలని లక్షలాది మంది విద్యార్థులు కంటిమీద కునుకు లేకుండా, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి నీట్ ఎగ్జామ్ లో పాల్గొన్నారు. చివరకు కొంతమంది అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కయి నీట్ పేపర్లు లీక్ చేసి లక్షలాది రూపాయల కు అమ్ముకున్నారు. ఫలితంగా అర్హులైన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలని, గతంలో ఈ టెస్టులు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకొనేవారు. కానీ మోడి సర్కారు దేశమంతా ఒకే పరీక్ష విధానం ఉండాలని 2019 నుండి ఉమ్మడి విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ పేపర్ లీక్ లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నే జరిగాయి. ఇది పచ్చి మోసం అని హెచ్చరించారు. బీజేపీ వైఫల్యం అని దేశమంతా కోడయి చూస్తుంటే మోడి పెదవి విప్పకుండా మిన్నకుండిపోయాడు. చివరకు కోర్టు జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. తిరిగి నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని మంచిదని చెప్పి పేపర్ లీక్ ల మీద సమగ్ర విచారణ జరిపించాలని, వెంటనే నివేదికను సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. కేవలం మెరిట్ మార్కులు వచ్చిన వారికే కాకుండా అందరికీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలని సీపీఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ ఎం కృపాసాగర్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, మండల నాయకులు విజయ్ కుమార్, సూర్యకుమార్, ప్రదీప్, దాస్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 20 నినాదం న్యూస్:**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు వికారాబాద్ పట్టణంలోని సంగం లక్ష్మీబాయి టీజీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్,పాఠశాల ప్రిన్సిపల్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులలో ఏమైనా తప్పులు నమోదైనట్లయితే ప్రజా పాలన సేవా కేంద్రాల్లో సరిచేసుకోండి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 20 నినాదం న్యూస్:**



ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు దొర్లినట్లు అయితే ప్రజా పాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజా పాలన సేవ కేంద్రాలను మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ కు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదుతో పాటు ప్రజాపాల సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా

**-ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**కుత్బుల్లాపూర్, జూన్ 20 (నినాదం న్యూస్):**



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద కలిసి కాలనీలో చేపట్టవలసిన భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి కాలనీలో త్వరలోనే భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు పనులను చేపడతామని, గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో కాలనీలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**మహేశ్వరం, జూన్ 20 (నినాదం న్యూస్) :**
యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుక్కు కూడా శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉండే జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ఒక కుమారుడు ఇద్దరు పిల్లలతో కలిసి టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. అతని కూతురు వందన ( 22) పాలమూరు యూనివర్సిటీలో రెండవ సంవత్సరం చదువుకుంటూ హాస్టల్లో ఉంటుంది. ఆమె పరీక్షలు రాస్తున్నందున తల్లిదండ్రుల ఇంటికి ఈనెల 8న తుక్కుగూడకు చేరుకుంది. జూన్ 16న యూపీఎస్సీ పరీక్ష రాయడానికి ఆటోలో మెహిదీపట్నం వెళ్ళింది. కూతురు రాకపోవడానికి గమనించి ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. గుండ్రని మొఖం, ఎత్తు 5 అడుగులు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చదువు వల్లనే సమాజంలో సమూల మార్పులు సాధ్యం





**కోడంగల్ జూన్ 20నినాదం న్యూస్:**
జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈసందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువును అందించే బడిని గుడి లాగా భావించి విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్య వల్లనే దేశ భవిష్యత్తును మార్చగలమన్న అబ్దుల్ కలాం వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. మహనీయుల ఆదర్శాలను పరిగణలోకి తీసుకొని తమ భవిష్యత్తును మార్చుకునే దిశగా విద్యార్థులు సంసిద్ధం కావాలని కోరారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులకి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నులి పురుగుల వల్ల పిల్లల లో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని, వీటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని, ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను పరిశీలించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, ప్రహరీ గోడలను పరిశీలించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధులు పక్కదారి మళ్లించరాదనీ,చేపట్టిన పనుల్లో నాణ్యత ఉండాలని సూచించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, త్రాగునీటి వంటి మౌళిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్,డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ ఓ రవీంద్ర యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, తాసిల్దార్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, మున్సిపల్ చైర్మెన్ జగ్గప్ప, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి,మండల విద్యాధికారి కె. రామ్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మన చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే

# నులి పురుగులను నివారించవచ్చు

**కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**




**మల్కాజిగిరి, జూన్ 20(నినాదం న్యూస్):**
మన చుట్టుపక్కల ఉండే ప్రాంతాలను శుభ్రత, పరిశుభ్రంగా ఉంచుకుంటే నులిపురుగులను నివారించవచ్చునని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గౌతమ్ నగర్ డివిజన్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరము వయసు గల చిన్నారుల నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న వారికి నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ నులి పురుగుల నివారణకు శుభ్రత పరిశుభ్రత పాటించాలన్నారు. పిల్లలు మలవిసర్జన పోయి వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంట్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. ఒకటి రెండు సంవత్సరాల వయసు గల చిన్నారులకు సగం టాబ్లెట్ 19 సంవత్సరాల వయసు గల వారికి 400 గ్రాముల ఫుల్ టాబ్లెట్ వేస్తున్నామన్నారు. ఇప్పుడు నులిపురుగుల మందులు తీసుకొని వారు ఈనెల 27వ తారీకు నుంచి 2వ దశ మళ్లీ నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాధా, ఏఎన్ఎంలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూన్ 20(నినాదం న్యూస్):**
నేరేడ్ మేట్ డివిజన్ సప్తగిరి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ లను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుల తో కలిసి పిల్లలకు లొల్లి పురుగుల నివారణ టాబ్లెట్లను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగులు రాకుండా సులభంగా నివారించాలని ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , శ్రీనివాసరావు, అలివేలు , అనురాధ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ ప్రకాష్, డాక్టర్ కపూర్, జానకమ్మ , మాధవి, యాదగిరి, శ్యామ్, రమేష్, గంగాధర్, నవీన్, సుమన్, రాజు, ఆల్బర్ట్, ప్రమీల, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

### నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన


# అవక తవకలపై న్యాయ విచారణ జరిపించాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి సిపిఎం
- కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య డిమాండ్




**కుత్బుల్లాపూర్, జూన్ 20 (నినాదం న్యూస్) :**
నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద ప్లే కార్డ్స్ చేత పట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య కే. బీరప్ప పాల్గొని మాట్లాడుతూ దేశంలో వైద్య విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులు ఆయా కళాశాలలో ప్రవేశాల కోసం 2013 నుండి నీట్ పరీక్షను జాతీయస్థాయిలో ఎన్ టి ఏ 2019 నుండి నిర్వహిస్తూ వస్తుంది. అంతకంటే ముందు ప్రతి రాష్ట్రం తమ రాష్ట్రంలోనే తామే ఎంట్రెన్స్ టెస్టులు నిర్వహించుకునేవారు. జాతీయస్థాయిలో ఉన్న విద్యా సంస్థల ప్రవేశాల కోసం ఆలిండియా ప్రీ మెడికల్ టెస్ట్ పేరుతో పరీక్ష నిర్వహించేవారు. 2013లో మధ్యప్రదేశ్లో వ్యాపం కుంభకోణం జరగటం, అంతకంటే ముందు కొన్ని రాష్ట్రాలలో పరీక్ష విధానం పేపర్ లీకులు కావడం జరుగుతున్నాయి అనే పేరుతో పరీక్షను కేంద్రీకృతం చేయాలని ఒకే పరీక్ష జాతీయస్థాయిలో ఉండాలని నీట్ ను తీసుకొని వచ్చారు. నీట్ పరీక్ష తీసుకున్న సందర్భంలోనే వివాదాలు చుట్టుముట్టాయి. ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు జాతీయస్థాయి పరీక్ష కూడా ప్రథమంగా సిబిఎస్ ఈ సిలబస్ తో పరీక్ష నిర్వహించడం మొదట కేవలం ఇంగ్లీష్ హిందీ భాషలలోనే పరీక్ష నిర్వహించడం చేశారు. ఈ కారణాలతో తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్ లాంటి రాష్ట్రాలలో ఆందోళనలు వచ్చాయి. నీట్ పరీక్ష విధానాన్ని 2016లో సమీక్షించి సుప్రీంకోర్టు 13 భాషలలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్ టి ఏ కు 2019 నుండి నీటి నిర్వహించడానికి కేంద్రం అప్పజెప్పింది. ఎన్ టి ఏ క్రిందకు అన్నీ పరీక్షలను తెచ్చి వీట్ పరీక్ష నిర్వహిస్తుంది. 2019లో నీట్ పరీక్ష బాధ్యతలు ఇచ్చినప్పుడు ఎన్ టి ఏ చాలా నిజాయితీగా ఉంటుందని చెప్పిన ఎన్ టి ఏ తమ దగ్గర భద్రంగా ఉండే ప్రశ్న పత్రాలు పరీక్ష ముందు రోజు ఏజెన్సీలకు ఎలా చేరాయనీ ప్రశ్నించారు. ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలలోనే పేపర్ లీక్ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పేపర్ లీకేజీ అంశంపై ఎన్ టి ఏ పాత్రపై కూడా సుప్రీంకోర్టు జడ్జితో సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక కేంద్రాలలో పేపర్ లీక్ అయిందనే అనుమానాలు ఉన్న నేపథ్యంలో నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని కోరారు. వైద్య విద్యలో చేరుటకు నిర్వహించే పరీక్ష ఎన్ టి ఏ కావడం వల్లనే లీకేజీ జరుగుతున్న నేపథ్యంలో పరీక్షలు నిర్వహించే బాధ్యతనుండి ఎన్ టి ఏ ను తప్పించి ప్రతి రాష్ట్రం తమకు తామే పరీక్షలు నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. తిరిగి నీట్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఇప్పటికే తమిళనాడు కేరళ కర్ణాటక రాష్ట్రాలు నీట్ అవకతవకలపై స్పందిస్తూనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, పార్టీ నాయకులు స్వాతి, ఈ దేవదానం, కే శీను, మల్లారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లు, బిఆర్ఎస్ నాయకులు



**మల్కాజిగిరి, జూన్ 20(నినాదం న్యూస్):**
సికింద్రాబాద్ లోని ప్యాట్నీ సర్కిల్ లో గల ఎస్ వి ఐ టి ఆడిటోరియం లో (మహబూబ్ కాలేజీ) లో మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు మొండా మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు తలసానీ శంకర్ యాదవ్ దశదిన కర్మ కార్యక్రమనికి బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు తలసానీ శంకర్ యాదవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రావుల శ్రీదర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిన్ విద్యార్థి చదువుకి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్థిక సాయం

- ఎమ్మెల్యే బండారిని అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కాప్రా, జూన్ 20(నినాదం న్యూస్):**
ఉప్పల్ నియోజకవర్గం లో సీటు సాధించిన పేద విద్యార్థులకు మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీకి చెందిన పెరపు నర్సింహం,దేవమని దంపతుల కుమారుడు ప్రశాంత్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో 3 వ సంవత్సరం చదువుతున్నాడు. మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి , పాల్గొన్నారు.


## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

**చేవెళ్ల జూన్20(నినాదంన్యూస్):**-ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట రాములు, జిల్లా కార్యదర్శి కందుకూరు వెంకట్ ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు జిల్లా అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో ఉపాధి హామీ పథకం లో కోట్లాదిమంది పేదలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు ఇలాంటి పథకాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నీరు గారిచే పద్ధతిలో నిధులు భారీ ఎత్తున తగ్గిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లకి గత 18 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వీళ్ళకి కేవలం 12 వేల రూపాయలు వేతనం ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు వారికి కనీస వేతనము 26 వేల రూపాయలు నెలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో 150 రోజులు పని దినాలు పెంచాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రతి వారానికి డబ్బులు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు నిధులని దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కాంట్రాక్టర్లకి ఈ నిధులు మళ్లిస్తున్నారని ఉపాధి కూలీ పొట్టగొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు పేదలకు చెందిన నిధులని కాంట్రాక్టర్లకి కట్టబెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దేవేందర్ శంకరపల్లి మండల నాయకులు మల్లేష్ అనంతయ్య వెంకటయ్య గార్లు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి జీవితాన్ని మార్చేది అక్షర జ్ఞానం ఒకటే

**-ప్రభుత్వ పాఠశాలల చదివే విద్యార్థులు కార్పోరేట్ విద్యార్థులతో పోటీగా ఫలితాలు సాధించాలి**

**కుత్బుల్లాపూర్, జూన్ 20 (నినాదం న్యూస్):**



ప్రతి వ్యక్తి జీవితాన్ని మార్చేది అక్షర జ్ఞానం ఒకటేనని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులతో పూర్తిగా ఫలితాలు సాధించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు. అనంతరం తాను మాట్లాడుతూ పేదల బ్రతుకులను మార్చేది విద్య మాత్రమేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సాహించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,కొలన్ జీవన్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. .

# సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న బొగ్గు బ్లాక్‌ను సంస్థకే కేటాయించాలి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం జూన్ 20, ( నినాదం న్యూస్):**
సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించమని కోరుతున్నాం ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి ఇదే విషయం విన్నవించబోతున్నాం తెలంగాణ ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన, కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ భవిష్యత్తు కొనసాగాలంటే కొత్త గనులు రావడం తప్పనిసరిని అన్నారు. ఈ గనులను వేలంపాట ద్వారా కాక నేరుగా ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి కేటాయించమని అడుగుతున్నాం, కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నికి చెందిన వారు కనుక ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ప్రధానమంత్రి తో అఖిలపక్షం ద్వారా కలవడానికి సహకరించాలని కోరుతున్నాంని అన్నారు. అఖిలపక్షం ద్వారా ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు.మా ప్రాంతం గనులు మాకు ఇవ్వండి అని అడగడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు. ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల వేలం పాటదారులు ఇప్పటివరకు ఆ గనులను చేపట్టలేదు, కనుక వాటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని కోరుతున్నాం అన్నారు.2015లోమైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ కు సవరణ చేసినప్పుడు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు దానికి భిన్నంగా వేలం పాటలు నిర్వహించకూడదు అంటు న్నారని ఇది చాలా విడ్డూరంగా ఉందన్నారు. వేలంపాటలో పాల్గొనకూడదు అని ఒక పక్క నిర్ణయం తీసుకొని సింగరేణిని పక్కకు ఉంచిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు, తమకు అత్యంత సన్నిహితమైన ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా ఏర్పాటు చేశారు ఇక్కడ వేలంపాటలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకొని ఒడిస్సాలో మాత్రం వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం ఇకనైనా మానుకోవాలని, వారి పాలనలో సింగరేణి విధ్వంసానికి గురైందని, గనులు మూతపడ్డాయని కొత్త గనులు రాలేదని, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది అన్నారు.సింగరేణి సంస్థను, సింగరేణి ఆస్తులను, సింగరేణి ప్రాంత కొత్త గనులను కాపాడుకోవడం కోసం తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, ఇప్పటికే గత ప్రభుత్వ బొగ్గు శాఖ మంత్రిని తాను కలిసానని, ఇప్పుడు కూడా ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రిని అవసరమైతే ప్రధానినీ కలవడానికి వేడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ, కోల్ ఇండియా కంటే మెరుగైన పనితీరు గలది సింగరేణి తెలంగాణ వెలుగుల ఖని గతంలో ఒరిస్సా రాష్ట్రంలోని బొగ్గు గనిని, వేలం లేకుండా సింగరేణి కి ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంగా ఇవ్వాలని అడుగుతున్నాం. తెలంగాణ లోని బొగ్గు గనులు సింగరేణి కే కేటాయించాలని అడుగుతున్నాం.సింగరేణికి సాధ్యం కాని గనుల వేలం వేసుకోవాలి.తెలంగాణ ప్రజల గుండెచప్పుడు సింగరేణి ఎన్నో లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించింది సింగరేణిని అన్నారు. అలాంటి సింగరేణి దివాళా తీసే విధంగా జరుగుతున్న కుట్రను క్షమించంసింగరేణికి అన్యాయం చేస్తే చరిత్ర క్షమించదుని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం సత్తుపల్లి వైరా శాసనసభ్యులు పాల్గొన్నారు.

## కొత్త వాళ్లు కనబడితే సమాచారం ఇవ్వండి


### -ఆదివాసి గిరిజనులకు సిఐ పిలుపు



**మణుగూరు జూన్ 20( నినాదం న్యూస్) :**
కొత్తవారు వారు కనిపిస్తే వెంటనే సమాచారం పోలీసులు అందించాలని మణుగూరు సతీష్ కుమార్ ఆదివాసి గ్రామంలో ఉన్న గిరిజనులను కోరారు. గురువారం మణుగూరు మండలం పగిడేరు గ్రామ శివారులో ఉన్న ఆదివాసి గిరిజన గ్రామాలను సిఐ ఈరోజు సందర్శించి వారు బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అడవిలో మగ్గి పోతున్న పోతున్న ఆదివాసి గిరిజనుల పిల్లలను నిత్యం స్కూల్ కి పంపించాలని వారికి విద్య బుద్ధులను నేర్పించాలని వాళ్లకి విజ్ఞప్తి చేశారు. ఆదివాసి గిరిజన పిల్లలకు కావలసిన పుస్తకాలు బట్టలు పెన్నులు పలకలు లాంటివి పంపిణీ చేసి వారితో సరదాగా గడిపారు. మానవత్వం లేని మనుషులకు అజ్ఞాత దళాలకు సహకరించవద్దు నీ సహకరిస్తే మీ జీవితాలు సర్వనాశనం అయిపోతాయని ఆయన విజ్ఞప్తి చేశారు. మీ గుడియాల్లో అజ్ఞాత వ్యక్తులు అడ్రస్ లేకుండా తిరిగే మనుషులకు ఆశ్రయం కల్పించిందని వారిని గిరిజన గ్రామాలు రాకుండా నిరోధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీ పిల్లలను చదివిస్తూ వారి ద్వారా కూడా మీరు విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. అందుకు ఆదివాసీలంతా ఐక్యత రాగంతో మీ ఆదేశాలు తప్పనిసరిగా పాటిస్తామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గేదెలు మృతి

**ఆళ్లపల్లి జూన్ 20 నినాదం న్యూస్:**



మండల పరిధిలోని అనంతోగు గ్రామపంచాయతీలోని వ్యవసాయ బోర్లకు సంబంధించిన త్రీఫేస్ కరెంటు విద్యుత్ తీగ తెగి కింద పడగ తిర్లాపురం గ్రామానికి చెందిన పడిగసుశీల, ఒక గేద, పూసం పద్మ, ఒక గేద రెండు గేదలు అటువైపు వెళ్ళగా తీగ తగిలి కరెంటు షాక్ తో మరణించాయి. నిన్న ఉదయం మేతకు వెళ్లిన గేదలు సాయంత్రం వరకు కూడా రాకపోయేసరికి సంబంధిత బాధితులు వెదకగా కరెంట్ షాక్ తో మరణించినట్లు గుర్తించి వెంటనే విద్యుత్ శాఖ, వెటర్నరీ అధికారులకు తెలిపారు. ప్రతిరోజు అవి ఇచ్చే పాలపై జీవనాధారంతో బ్రతుకుచుండగా ఈ విధమైన దుర్ఘటన జరిగిందని బాధితులు బోరున విలపించారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి గేదె ఒక్కదానికొచ్చి సుమారు లక్ష రూపాయలు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షుడు వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య డిమాండ్ చేశారు.

## మల్లారం ఎస్సీ కాలనీవాసుల వనబోజనాలు

**ఆళ్లపల్లి/పినపాక నినాదం న్యూస్:**



పినపాక మండల పరిధిలోని మల్లారం ఎస్సీ కాలనీ వాసులు తిరణాల గ్రామ చివరిలోని అటవీ ప్రాంతం దగ్గరికి వెళ్లి సంతోష సంబరాలతో కులపెద్ద నల్ల సిలువరీ ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా చిన్నారులు యూత్ డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు వేశారు. అనంతరం శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుట కొరకు చిన్నారులు పెద్దలు ఆటలాడారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### -కలెక్టర్ ముజమిల్లా ఖాన్



**ఖమ్మం, జూన్ 20, ( నినాదం న్యూస్):**
ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ చింతకాని తహశీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేపట్టి, ధరణి, రిజిస్ట్రేషన్ స్లాట్ల పెండింగ్ లను అడిగి తెలుసుకున్నారు. సక్సేషన్ పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి, కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారునికి ఫోన్ ద్వారా తహసిల్ కార్యాలయానికి త్వరితగతిన వచ్చి, పరిష్కరించుకోవాలని సూచించారు. సక్సేషన్ కు సంబంధించి కావాల్సిన ధృవీకరణల విషయమై సంబంధిత అధికారులకు, నిర్ణీత వ్యవధిలోగా ధృవీకరణల జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలానికి సంబంధించి ధరణికి సంబంధించి ఏ ఏ దరఖాస్తులు పెండింగులో ఉన్నవి, రిజిస్ట్రేషన్ స్లాట్ లు ఎన్ని ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణకు గురయిన దరఖాస్తుల విషయమై, దరఖాస్తుదారునికి తిరస్కరణకు కారణం తెలుపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారానికి వ్యక్తిగత శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా చింతకాని నాయబ్ తహసీల్దార్ వీరభద్ర నాయక్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

### - జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ఖమ్మం, జూన్ 20, ( నినాదం న్యూస్):**



అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌష్టికారాన్ని మెనూ ప్రకారం పిల్లలకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చింతకాని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్ లో సామాగ్రి నిలువను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ప్రతిరోజు కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. పిల్లల ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రక్తహీనత, బలహీనంగా ఉన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం, సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పిల్లలతో పాటు నేలపై కూర్చొని, పిల్లలకు గేయాలు పడేలా, గేయాలకు అనుగుణంగా నృత్యం చేసేలా ప్రోత్సహించి, పిల్లలను చైతన్య పరిచారు. కలెక్టర్ పిల్లలతో మమేకమై కొద్దిసేపు సరదాగా గడిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నవారే ఉన్నతంగా ఎదుగుతారని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా చింతకాని మండల నాయబ్ తహశీల్దార్ వీరభద్రనాయక్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, అంగన్వాడీ టీచర్లు, ఆయా ఉన్నారు.

# వైయస్సార్ నగర్‌ని కాపాడండి

- అక్రమసిలకు పాల్పడుతున్న వరలక్ష్మి పై చర్య తీసుకోండి
- అక్షర మహిళా సంఘం డిమాండ్



**మణుగూరు జూన్ 20( నినాదం న్యూస్) :**
మణుగూరు మండలంలో కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న వైఎస్ఆర్ కాలనీ పై కొంతమంది దుర్మార్గులు ఈ కాలనీవాసులపై కన్నుబడి కాలనీ కాలినే కాళీ చేయాలని వైఎస్ఆర్ నగరవాల్సిన బెదిరిస్తున్నారని కాంగ్రెస్ మహిళా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం రేణుక చౌదరి కాంగ్రెస్ మహిళ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...... వైయస్సార్ నగర్ కాలనీ వాసులపై కాంగ్రెస్ పార్టీలో భోగినేని వరలక్ష్మి అనే మహిళ నాయకురాలు కార్మిక శాఖ నాయకురాలు అని చెబుతూ వైయస్సార్ నగర్ కాలనీవాసులను బెదిరిస్తుందని మన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో సింగరేణి కాలరీస్ లో ఉన్న సెక్యూరిటీ గార్డ్ సహాయంతో వైయస్సార్ నగర్ కాలనీ వాళ్ళని బెదిరిస్తున్నారని గుడిసెలను పీకేస్తామని బలవంతం చేస్తున్నట్టుగా వాళ్ళ ఆరోపించారు. గత 15 ఏళ్లుగా ఈ వైయస్సార్ నగర్ కాలనీ రాజశేఖర్ రెడ్డి హయాంలోని ఈ కాలనీ శాంక్షన్ చేయడం జరిగిందని అప్పటినుంచి నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని వారు పేర్కొన్నారు.లేని పదవిని పేరు చెప్పుకొని ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న వరలక్ష్మిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఈ వారిపై కన్నేసిన ఈ భోగినేని వరలక్ష్మి 10 లక్షలు ఇవ్వండి మేము గుడిసెలను కాపాడుకోండి అంటూ వాళ్ళని బ్లాక్మెయిల్ పాల్పడుతున్నట్టుగా వాళ్ళు ఆరోపించారు. వెంటనే అరాచకాన్ని ఆఫ్ చేయాలని స్థానిక సీఐకు జిల్లా కలెక్టర్ గారికి ఎస్పీ గారికి సంబంధిత మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే కూడా పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని వారి పేర్కొన్నారు. మా గ్రామం వస్తే మేమే ఉరి పిచ్చి కొడతామని వారు వారి హెచ్చరిక జారీ చేశారు .ఇప్పటికైనా వైఎస్ఆర్ కాలనీ ప్రజలపై దయ దక్షిణాలతో సహకరించి ఆ కాలనీ కావలసిన రోడ్లు విద్యుత్ సౌకర్యం కూడా కనిపించాలని మరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గోగినేని వరలక్ష్మి పై చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అక్షరమైన సంఘ సభ్యులు 15 మంది పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మంప్రతినిధి జూన్ 20,( నినాదం న్యూస్):**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలు, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎంతమంది ఉన్నది పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి ఎక్కువగా ఏ ఏ వ్యాధుల వారు వస్తున్నది, ల్యాబరేటరీ లో ఏ ఏ తరహా పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో డయాబెటిస్ నిర్ధారణ అయిన రోగులకు ఏ విధంగా ఫాలో అప్ చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఆరోగ్య కేంద్ర పరిధిలో 13 ప్రసవాలు కాగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 4 సాధారణ ప్రసవాలు జరిగినట్లు, 9 ప్రసవాలకు జిల్లా ఆసుపత్రికి పంపగా, ఆపరేషన్ ద్వారా డెలివరీలు జరిగాయని వైద్యాధికారి తెలిపారు. గర్భిణిగా నిర్ధారణ అయినప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పౌష్టికాహారం, యోగా, వ్యాయామాల గురించి అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని, అప్పుడు అన్ని సాధారణ ప్రసవాలు జరుగుతాయని, ఈ దిశగా వైద్యాధికారి, సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ ఆరోగ్య అధికారి తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో శుచి, శుభ్రత, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వీరు తమ విధులు సక్రమంగా చేపడితే, ప్రజలు ఆసుపత్రులకు వెళ్లే అవసరం రాదని ఆయన అన్నారు. ప్రస్తుతం పిల్లలు, యువతలోను అనీమియా, ఎముకల బలహీనతలు వస్తున్నాయని, ఈ దిశగా రాకుండా నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ఎంతమందికి బి.పి., షుగర్ లకు మందులు ఇస్తున్నది అడిగి, బి.పి., షుగర్ లకు మంచి మందులు పూర్తి ఉచితంగా అందజేస్తామని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారి డా. అల్తాఫ్, చింతకాని మండల నాయబ్ తహశీల్దార్ వీరభద్రనాయక్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రపంచానికి జ్ఞానం నేర్పేవి పత్రికలే..



**ఖమ్మం, జూన్ 20, ( నినాదం న్యూస్):**
పత్రికలు ప్రపంచానికే జ్ఞానం ఇస్తాయని, అలాంటి బృహత్తరమైన వ్యవస్థలో పనిచేసే జర్నలిస్టులకు కనీస వేతనం ఇచ్చేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మంలో నగునూరి శేఖర్ అధ్యక్షతన జరుగుతున్న టియుడబ్ల్యూజె రాష్ట్ర మూడవ మహాసభల్లో రెండో రోజు గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టు వృత్తిలో ఉన్న వ్యక్తులు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గ్రామీణ జర్నలిస్టు నుంచి పట్టణాల్లో పని చేస్తున్న వారి వరకు ఇల్లు, వైద్యం అందించాలని, ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఉండీ లేని జీతాలతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ తమ జీవితాలు గడుపుతున్నారని అన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో ఉందని, ఎన్డి టీవీ లాంటివే మూసేసే పరిస్థితులు వచ్చాయని, నిజాలను నిజాయితీగా రాసే జర్నలిస్టులపై దాడులు కూడా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఇబ్బందులను తట్టుకొని సురవరం ప్రతాపరెడ్డి వంటి జర్నలిస్టు యోధులను ఆదర్శంగా తీసుకొని ఆ వారసత్వాన్ని ప్రస్తుత జర్నలిస్టులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్ట్ అధ్యయనం పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తాను విశాలాంధ్ర దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన రోజులను, తన గురువు రాఘవాచారి, శ్రీనివాస్‌రెడ్డిలను ఆయన గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం సాగే పోరాటంలో తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సభలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి విరాహత్ అలీ, జాతీయ నాయకులు అమర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భావ స్వేచ్ఛకు భంగం కలగదు : ఉపముఖ్యమంత్రి భట్టి



**ఖమ్మం, జూన్ 20, ( నినాదం న్యూస్):**
భావస్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చట్టాన్ని తీసుకరావాలనే మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని, ఆ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికీ ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో నిజాలు రాయాలని ఆయన అన్నారు. మంచి జర్నలిజానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. రుణమాఫీ విషయంలో అనుమానాలు, అపోహలు వద్దని, తప్పకుండా నూరుశాతం చేసి తీరతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిమతానికి అనుగుణంగా పని చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ఉద్యోగాలు తదితర సౌకర్యాలన్నీ వస్తాయని అందరూ భావించారని, అది జరగలేదని, అదే సందర్భంలో మీడియాతో సహ ప్రజాస్వామ్యంలో ప్రజల భావ స్వేచ్ఛ విధ్వంసం అయిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి శీల భావాలు కలిగిన ఖమ్మంలో ఈ సభలో మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ సభలో వైరా ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు 23 ఎకరాల స్థలం కేటాయిస్తాం

- వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా
- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) నేతలకు హామీ



**ఖమ్మం జూన్ 20, ( నినాదం న్యూస్):**
ఖమ్మంలో ని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయించి...వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు.ఖమ్మంలోని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం కలెక్టర్ ను అభినందించేందుకు వెళ్లిన...టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా...ఎట్టి పరిస్థితుల్లో ఈసమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు.జీఓ నెంబెర్ 147 ప్రకారం ప్రభుత్వం 23 ఎకరాల 2 గుంటల భూమిని కేటాయించిందని ఆయన పేర్కొన్నారు.అందులో 8 ఎకరాల భూమి అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యేమ్నాయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో,తహసీల్దార్ లు...సర్వేయర్ లతో చర్చిస్తున్నట్లు తెలిపారు.అదే ప్రాంతంలో మరో రెండు సర్వే నెంబర్ లలోని భూమి కి మార్కెట్ వ్యాల్యూ తక్కువగా ఉన్న....8 ఎకరాల భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు.23 ఎకరాల భూమిని ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. నూతన కలెక్టర్ గా మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.మరో 20 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను పెంచే అవకాశం ఉన్నందున ఈసమస్యను వేగవంతం గా పరిష్కరించనున్నట్లు తెలిపారు.

**కలెక్టర్ ను కలిసిన వారిలో టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్)**
జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి,ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,జి.ప్రశాంత్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అమరవరవు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు,టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్,ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్,మందుల ఉపేందర్,అడేపు ఉపేందర్,టెంజూటౌన్ అధ్యక్షులు ఎలమందల జగదీష్,ఉపాధ్యక్షులు నరాని సాయి,సాయి కార్తీక్,గువ్వల రాజు,గణేష్,వీడియో జర్నలిస్టు సంఘం నాయకులు సాక్షి సతీష్,భూక్య గణేష్,కల్లూరి గణేష్,లంక సునీల్,దేవేందర్,...ఖమ్మం ప్రెస్ క్లబ్ నేతలు తోట గణేష్,వెంపటి నాయుడు,మోదుగు శ్రీధర్,ఫోటోగ్రాఫర్స్ సాక్షి రాజు,వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం

### -విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**ఆళ్లపల్లి జూన్ 20 నినాదం న్యూస్:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు సంఘమిత్ర, రేవంత్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర మాట్లాడుతూ ఒకటి నుంచి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థులకు మాత్రలు వేయకూడదని సిబ్బందిని కోరారు. ఈ మాత్రం కారణంగా పిల్లల్లో శారీరక మానసిక అభివృద్ధి ఉంటుందని, రక్తహీనత నుంచి రక్షింపబడతారని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, మూడు నుంచి 19 ఏళ్ల చిన్నారులకు ఒక పూర్తి మాత్రను ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో బత్తిన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతరావు, ఉపాధ్యాయులు వీరన్న, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**మల్కాజిగిరి, జూన్ 20(నినాదం న్యూస్):**
గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ లోని మల్లన్న స్వామి ఆలయంలో గురువారం మల్లన్న స్వామి జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్లన్న స్వామి దీవెనలతో ప్రతి ఒక్కరిని ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీక్యాంప్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో జానారెడ్డి, ఉత్తం జన్మదిన వేడుకలు

- **హాజరైన ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి శంకర్ నాయక్, కృష్ణయ్య, నాయకులు, శ్రేణులు**





**మిర్యాలగూడ జూన్ 20 (నినాదం న్యూస్)** మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ (రాజీవ్ భవన్) కార్యాలయాలలో గురువారం తెలుగు రాష్ట్రాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సిఎల్పి నేత, ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి, ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిల పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథు లుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నల్గొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌లతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమాను లతో కలిసి ఘనంగా వేడుకలను నిర్వహిం చారు. ఈసందర్భంగా భారీ కేక్ కట్ చేయడం జరిగింది. స్వీట్లు తినిపించారు. అదేవిధంగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిలే శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, మాజీ పీసీసీ సభ్యులు పగి డి రామలింగ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు గాయం ఉపేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిలే వెంకన్నయాదవ్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మహ బూబ్ అలీ, పైడిమర్రి నరసింహారావు, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మైనార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు సలీం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలర్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, చలపతిరావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్, మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి, బసవయ్య గౌడ్, మెరుగు శ్రీనివాస్, మేడ సురేందర్ రెడ్డి, ఆవుల బక్కారెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి, జగ్గారెడ్డి, బొంగరాల కిరణ్, దైద సురేష్, పోలిశెట్టి అజయ్, కోట శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట



**కాటారం జూన్ 20 (నినాదం న్యూస్:** కాటారం మం డలం దామరకుంట గ్రామ అంగన్వాడీ కేంద్ర ఆధ్వర్యం లో గురువారం అంగన్ వాడి బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ 3 సంవత్సరాల ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రం చేర్చడం వలన విద్యతో పాటు ఆటపాటలతో పోషక ఆహారం అందించడం జరుగుతుందని, మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రీ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహిం చారు. జాతీయ నులి పురుగు ల నివారణ దినోత్సవ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు త్రివేణి, కౌసల్య, ఆశాలు సంధ్యారాణి, వసంత, శైలజ, యూత్ నాయకులు ఎనగంటి తిరుపతి రెడ్డి, రమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటులో జానారెడ్డి కృషి మరువలేనిది

**మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్..**



**మిర్యాలగూడ,జూన్ 20(నినాదం న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సీఎల్పీ నేత మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కృషి మరువలేనిదని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల జన్మదిన సందర్భంగా స్థానిక గాంధీ పార్కు స్కూలు యందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారి జన్మదిన కేక్‌కట్ చేసి స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలు జరుపు కుంటున్న మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కెప్టెన్‌గా దేశానికి ఎనలేనిసేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు పగిడి రామలిం గయ్య యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, కౌన్సిలర్లు మలగం రమేష్, ఉదయ్ భాస్కర్, సలీం, కాంగ్రెస్ నాయకులు ఖాదర్, సత్యం, గోవింద్ రెడ్డి, దుర్గారావు, అంజయ్య, అశోక్, కోల వెంకన్న, వినయ్, నరేష్,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జానారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి ,జూన్ 20 (నినాదం న్యూస్):** మాజీ మంత్రి ,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానా రెడ్డి జన్మదినం సందర్భంగా హైద్రాబాద్ లోని వారి నివాసంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి జానారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఉన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలి

## - రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ బ్యూరో, జూన్ 20(నినాదం న్యూస్).** ధరణి ధరఖా స్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కోరారు.గురువారం ఆయన కలెక్టరేట్లోనితన ఛాం బర్‌లో ధరణి సమస్యలపై కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిప తులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ సర్వే నెంబర్స్, పెండింగ్ మ్యుటేషన్స్, కోర్టు కేసులు, తదితర అం శాలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాడ్యూల్ వచ్చిన ప్పుడు ఏఅంశాలను పరిశీలన చేయాలి అనే విషయాలతో రిమార్క్స్ తప్పులుబులేకుండా రాయాలన్నారు. సమ స్యలు ఎక్కడున్నాయో గుర్తించి చెక్ లిస్టులో పొందుపరచాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏ అనుమానం వచ్చిన తాము అందుబాటులో ఉంటామని, జాగ్రత్తగా, క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు సత్వరమే పరిష్కారం అందేలా చూడాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో కలెక్టరేట్లోని విభాగాల అధిపతులు సిబ్బంది హాజరయ్యారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**కోదాడ,జూన్ 20(నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గంలోని ఆరు మండ లాల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభా గం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వ ర్యంలో ఘనంగా రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి జన్మదినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నదానం పలుచోట్ల నిత్య వసర వస్తు వులు పలువురు నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ పలు దర్గాలో ఉత్తమ్ నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలంటూ ప్రత్యే కపూజలు చేశారు. గ్రామాల్లో మొక్కలు నాటడంతోపాటు ఉత్తమ్ చిత్రప టాలకు పాలాభిషేకం చేసారు.అనంతరం కార్యక్ర మాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా నిరం తరం ప్రజల పక్షాన ఉంటూ అధికారం ఉన్న లేకున్నా ప్రజాసంక్షేమమే ధ్యేయం గా పనిచేసిన నాయకుడిని కొనియా డారు. లక్ష్మీపురం కాలనీలో ఉత్తమ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మొక్క లను నాటి కాంగ్రెస్ పార్టీ వికలాం గుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ తన అభిమానాన్ని చాటుకు న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# 27 వరకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు

## కల్పన పనులను పూర్తి చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 20 నినాదం న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపా యాలు కల్పన పనులను ఈ నెల 27 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠ శాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనుల పురో గతిపై విద్యా, పంచా యతీరాజ్, గిరిజన ఇంజనీరింగ్, టిజిఈ డబ్ల్యుఐడిసి ఇంజనీ రింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ జిల్లాలో 265 పాఠశా లల్లో మేజర్, మైనర్ మరమ్మత్తుల పను లు పర్యవేక్షణకు పంచా యతీరాజ్, గిరిజన, టిజిఈడబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. మండలాల వారిగా పనులను పురోగ తిని అడిగితెలుసుకున్న ఆయన ఈ నెల 27వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం చారు. పాఠశాలలు పునః ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఇంకనూ పనులు పూర్తీ కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతతో మౌలిక సదుపా యాలు కల్పన పనులు చేపట్టిం దని పనులలో జాప్యం కాకుండా నిరంతరాయంగా జరిగేందుకు ముందస్తుగా 25 శాతం నిధులు మంజూరు చేశా మని తెలిపా రు. మరమ్మత్తులకు 14.21 కోట్ల రూపాయలకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేశామని అన్నారు. మరమ్మ త్తులు పూర్తయిన అన్ని పాఠశాలల్లో తక్షణమే రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఇంకా ఎక్క డైన పనులు ప్రారంభించపోయినట్లయితే తక్షణమే ప్రారంభిం చాలని, పనుల ప్రగతిపై నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశా లల్లో చేపట్టిన పనులపై మరింత ఫోకస్ చేయాలని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరింత వేగంగా పనులు పూర్తి చేయా లని కలెక్టర్ సూచించా రు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి రాంకుమార్, పిఆర్ ఈఈ దిలీప్, టిజిఈడబ్ల్యు ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి వీరభద్రం, ఆయా శాఖల డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబం ధాల అధికారి కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ద్వారా జారీ చేయనైనది.

# ఐసెట్, బిఎడ్ ప్రవేశ ఫలితాలలో మాతృశ్రీ ప్రభంజనం




**చౌటుప్పల్ జూన్ 20(నినాదం న్యూస్ )** చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని గుండు నిఖిత ( బీఎస్సీ- ఎంపీసీఎస్)ఇటీవల నిర్వహించిన ఐసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 85 వ ర్యాంక్ సాధించగా... అదే కళాశాలకు చెందిన విద్యార్థిని సయ్యద్ అమీషా బేగం (బీఎస్సీ- ఎంపీసీఎస్) )బి.ఎడ్ ప్రవేశ ఫలితా లలో 282 వ ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బీసీ వసతి గృహాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం

## ఇంచార్జ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నుస్రత్ అలీ



**మిర్యాలగూడ జూన్ 20 (నినాదం న్యూస్):** మిర్యాల గూడ పట్టణంలోని బీసీ వసతి (హాస్టల్) గృహాల్లో ప్రవేశాలకు సీట్లు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మిర్యాలగూడ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎండి.నుస్రత్ అలీ కోరారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాల గూడ ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహం (ఏ)లో 60 ఖాళీలు ఉన్నాయని, కళాశాల బాలుర వసతిగృహం (బి) లో 60 ఖాళీలు, ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతిగృహం మిర్యాలగూడలో 70 ఖాళీలు, ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం మిర్యాలగూడలో 50 ఖాళీలు, ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం లో 35 ఖాళీలు, ఉన్నాయని ఆయన తెలిపారు. కళాశాల బాలుర, బాలికల వసతి గృహ అడ్మిషన్ల కోసం (బాలుర) ఎండి నుస్రత్ అలీ వసతి గృహ సంక్షేమాధికారి 9959789041, (బాలికల) బి కవిత వసతి గృహ సంక్షేమ అధికారిని 8897840936, అదేవిధంగా 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం (బాలుర) ఎస్ లక్ష్మయ్య వసతి గృహ సంక్షేమ అధికారి 9959789041, (బాలిక)లకు ఈ కవిత వసతిగృహ సంక్షేమ అధికారిని 8897840936 నెంబర్లకు సంప్రదించి అడ్మిషన్ల లను పొందాలని నుస్రత్ అలీ కోరారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హాసన్ పర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థి విద్యార్థినీలకు పుస్తకాలు, వస్తువులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారని, ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుంది. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు.పాఠశాలకు ఎమ్మెల్యే విచ్చేయడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమాదేవి , ఉపాధ్యాయులు, ఏఏపీ చైర్మన్ రజిత, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ జొరిక పూలమ్మ, ఆనంద్, గొర్రె కిరణ్, గుడి చైర్మన్ వెంకట స్వామి, హసన్ పర్తి మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, విద్యార్థినీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా ముసాయిదా బడ్జెట్ అంచనాలను ఆమోదించిన కౌన్సిల్



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2024-2025 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించింది. 1/3 కోరం ఉన్న తర్వాత బడ్జెట్ సమావేశం ప్రారంభించడం జరిగింది. బల్దియా అకౌంట్స్ అధికారి బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటి సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది.రూ 650 కోట్ల 12 లక్షల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు.ఇందులో రూ 237 కోట్ల 2 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ 410 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సిలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ నియామకం

# ఉద్యమ ఫలితమే: జిల్లా సాధన సమితి



**మిర్యాలగూడ, జూన్ 20(నినాదం న్యూస్):** పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన పట్టణాలకు జిల్లా సబ్ కలెక్టర్ నియామకం చేయడం మిర్యాలగూడ జిల్లా కోసం చేసిన పోరాట ఫలితమేనని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ నాయకులు మాలోథ్ దశరథ్ నాయక్, మారం శ్రీనివాస్, మాడుగుల శ్రీనివాస్,బెజ్జం సాయి లు చెప్పారు. గురువారం సాయంత్రం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సంవత్సరంపైగా ఉద్యమం చేసినట్లు చెప్పారు.ఎన్నికల సమయంలో అన్ని జిల్లా ఏర్పాటు కోసం హామీ ఇచ్చాయని అందులో బాగంగా పరిపాలన సౌలభ్యం పేరుతో సబ్ కలెక్టర్ ను నియమించడంతో ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులో వస్తాయని చెప్పారు.సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అని సమస్యలు మిర్యాలగూడలో పరిష్కారం కావాలని కోరారు.సబ్ కలెక్టర్ నియామకంపట్ల మిర్యలగూడ జిల్లా సాధన సమితి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో షోయబ్, నాగభూషణం, జయ రాజు, సైదులు,మహేష్, తిరుపతయ్య, యాదగిరి,చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘువీర్ రెడ్డికి ఆర్ఎంపీల వినతిపత్రం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్) :** గ్రామీణ వైద్యులపై జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహిస్తున్న దాడులను నివారించి తమను ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీ నరసయ్య, జనరల్ సెక్రెటరీ పోలిశెట్టి రాజేందర్ గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పాలనలో గ్రామీణ వైద్యులకు జీవో ద్వారా శిక్షణ ఇచ్చి నేటి వరకు సర్టిఫికెట్లు అందజేయలేదని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న తమకు సర్టిఫికెట్స్ అంద జేసి వైద్య సేవలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ...పార్లమెంటు సమావేశాలలో సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. వెంకటేశ్వర్లు, చంద్రయ్య, లక్ష్మణ గౌడ్, రాజబాబు రెడ్డి ,నాగుల మీరా, తదితరులు ఉన్నారు.

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆయా పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ నెల 24 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షతో పాటు, ఈ నెల 30 నుండి జూలై 04 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అలాగే ఈ నెల 23 నిర్వహించనున్న నీట్ పీ.జీ ఎగ్జామ్ ఏర్పాట్లపై సమీక్ష జరుపుతూ, అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలు, డివిజనల్



అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షల్లో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. నీట్ పీ.జీ ఎగ్జామ్ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షలు సాఫీగా కొనసాగేలా సంబంధిత అధికారులతో పాటు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎంలను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షల నిర్వహణ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ శ్రీనివాస్, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకుడు పవన్, ఆర్టీసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 22న రాష్ట్ర సైక్రాయిస్ట్

# 10వ మహాసభ

### హజరు కానున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్) :** ఈ నెల 22న నిజామాబాద్‌లో రాష్ట్ర సైక్రాయిస్ట్ 10వ మహాసభ సద స్సు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ సైక్రాయిస్ట్ సొసైటీ తెలంగాణ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర విశాల్ ఆకుల తెలిపారు. మహాసభకు సంబంధించి స్థానిక ఖలీల్‌వాడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ యువత ఇటీవల మత్తు పదార్థల బారీన పడుతున్న కేసు లు శరవేగంగా పెరుగుతున్నాయని, మత్తు పదార్థాలు, గంజా యి, చిన్న పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలు అవుతున్నారని, వీటి నిరోధాలపై మహాసభ సదస్సు నిర్వహించటం జరుగుతుంద న్నారు. ఈ మహాసభ సదస్సుకు దేశంలోని నలు మూలాల నుం చి ప్రముఖ మానసిక వైద్యులు హజరుకానున్నారని తెలిపారు. యువకులు మత్తుకు బానిసలు కాకుండా వారికి అవగాహన పెంపొందించే కార్యక్రమాలను రూపొందిస్తున్నామని విశాల్ తెలిపారు. యువత మత్తు పదార్థాలు తీసుకుంటే కలిగే అనా ర్థాలపై 23న ఉదయం 7 గంటలకు పాత కలెక్టర్ క్రీడా మైదా నం నుంచి ఖలీల్‌వాడీ రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. నేడు యోగా డే సంద ర్భంగా ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన జడ్జిలు హజరుకానున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇందూర్ శాఖ అధ్యక్షుడు విజయ్‌నంద్, జీవన్‌రావు, జగదీష్‌లు పాల్గొన్నారు.

# బాలికల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఇంటర్ విద్యా అధికారి

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్) :** నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ, అధ్యాపకుల పనితీరు సమీక్షించి ప్రిన్సిపల్ ను, సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో ఇదే విధంగా కళాశాలను అభివృద్ధి పథంలో ముం దుకు నడపాలని ఆకాంక్షించారు. 2023-24 విద్యా సంవత్స రంలో నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. వెయ్యి మార్కులకు గానూ అత్యధి కంగా రెండవ సంవత్సరంలో 971 మార్కులు బీపీసీ విద్యార్థిని అయేష ఫాతిమా సాధించగా, ఒకేషనల్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ లో 500 మార్కులకు గాను 494 మార్క్ లు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్య అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. బాలికల కళాశాల జిల్లాలో మంచి ఫలితాలు సాధిం చడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. బాలికల కళాశా లలో గత సంవత్సరం 1100 పై చిలుకు విద్యార్థులతో కళాశా లను ప్రిన్సిపాల్ సమర్థవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా ఇం టర్ విద్యాధికారి అభినందించారు. కళాశాలలో అన్ని సబ్జెక్టులను బోధించడానికి అధ్యాపకులు ఉండడంతో పాటు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఫర్నిచర్, మంచినీటి వసతి, మరుగుదొడ్లు, అధునాతన భవనాలతో బాలికల కళాశాలలో తరగతుల నిర్వహణ పట్ల జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు అధిక



సంఖ్యలో కళాశా లలో అడ్మిషన్లు పొంది ప్రభుత్వ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అధ్యాపకులు మరింత ఉత్సా హంతో పని చేస్తూ తమ లక్ష్యాన్ని మించి ఫలితాలను సాధించ డానికి కృషి చేయాలని ఆదేశించారు. అధ్యాపకుల పని తీరుతో పాటు కళాశాల కార్యాలయ సిబ్బంది, ఫైళ్ళ నిర్వహణ పనితీ రును అభినందించారు. సమావేశంలో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పదవ తరగతి పాస్ అయి వచ్చిన ప్రతి విద్యార్థినికి అడ్మిషన్ ఇవ్వడానికి సిబ్బంది అందుబాటులో ఉంటారని కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జాహాన్ తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది తనకు పూర్తి స్థాయి లో సహకరిస్తూ కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ అన్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బండోజ్ మాత్రలు

## ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు

**సుల్తానాబాద్, జూన్ 20 (నినాదం న్యూస్):** నులి పురుగుల నివారణకు 2 నుండి 19 సంవత్సరాల నిండి న ప్రతి ఒక్కరికి ఆల్బండోజ్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు పిలుపునిచ్చారు. గు రువారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రా మంలోని బాలికల గురుకుల పాఠశాలలో వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పి ల్లలలో నులిపురుగులు చేరితే రక్తహీనత మొద లై ఆకలి మందగించడం,కడుపునొప్పి వికారం వాంతులు విరోచనాలు బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటికి నివారణగా వైద్యుల సూచనల మేరకు ఆల్బెం డజోల్



మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీటీసీ పులి అనుష, గర్రెపల్లి పీ హెచ్ సి డా క్టర్ అనుదీప్, మెడికల్ ఆఫీసర్, గురుకుల పాఠ శాల ప్రిన్సిపల్ అరుణ తోపాటు ఉపాధ్యాయు లు పి హెచ్ సి సిబ్బంది విద్యార్థులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## ఎమ్మెల్యే సత్యం



**మల్యాల ,జూన్ 20 (నినాదం న్యూస్):** వ్యక్తిగత పరిశు భ్రతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండొజల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అగంతపు రవళి వంశీధర్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, శనిగరపు తిరుపతి, తాటిపాముల జగదీశ్వర్, కటుకూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సంజయ్‌ని కలిసిన గ్రూప్1 అభ్యర్థులు

## 1:100 చొప్పున ఎంపిక చేసేలా చూడాలి: నిరుద్యోగులు




**కరీంనగర్ జిల్లా:జూన్ 20 (నినాదం న్యూస్ ):** గ్రూప్1 అభ్యర్థులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను ఈరోజు కరీంనగర్ లోని తన నివాసంలో కలిశారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షల కోసం ప్రిలిమ్స్ నుండి 1:100 చొప్పున ఎంపిక చేసేలా చూడాలని నిరుద్యో గులు ఆయనను కోరారు. గత నాలుగేళ్లలో మూడు సార్లు గ్రూప్ 1 పరీక్షలను రద్దు చేయడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని వారు మంత్రి ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధి కారంలోకి వస్తే 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విషయాన్ని నిరుద్యోగులు గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 6 నెలలైనా పట్టించు కోవడం లేదని నిరుద్యోగులు వాపోయారు. గ్రూప్ 1 పోస్టులు అత్యధికంగా ఉండటం వల్ల 1: 50 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తే నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ కు 1:75 చొప్పున ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేశారన్నారు.ఇచ్చిన హామీ నెరవేర్చక పోతే భారీ ఎత్తున ధర్నా చేస్తామని నిరుద్యోగులు తెలిపారు. నిరుద్యోగుల డిమాండ్ న్యాయమైనదే నని బండి సంజయ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేయాలని బండి సంజయ్ అన్నారు. నిరుద్యోగుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

# కానిస్టేబుల్‌పై అఘాయిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- పోలీస్ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కాళేశ్వరం ఎస్సై..
- తమ కనుసన్నల్లో పనిచేసేవారికే ఇక్కడికి ట్రాన్స్‌ఫర్‌లు
- ఎస్ఐ దురాఘాతానికి మంత్రి బాధ్యత వహించాలే
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**మంథని జూన్ 20 (నినాదం న్యూస్):** మహిళా కానిస్టేబుల్ పై అఘాయిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నాటి నుంచి నేటి వరకు పోలీస్ వ్యవస్థలను మంథని ఎమ్మెల్యే కుటుంబం భ్రష్టుపట్టిస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిదిలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఓ మహిళాకానిస్టేబుల్‌పై అఘాయిత్యానికి పాల్పడటం ఈ వ్యవహారం కాళేశ్వరక్షేత్రానికే మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు.



గతంలో ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఐ వ్యవహారంపై తమ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే సదరు ఎస్ఐకి కాళేశ్వరంలో పోస్టింగ్ ఇప్పించారన్నారు. కాళేశ్వరం ఎస్ఐ మంత్రిసోదరుడికి సన్నిహితు డని పదేపదే చెప్పేవాడని, వారి అండదండలతోనే అఘాయి త్యాలు, ఆరాచకాలకు పాల్పడ్డాడని అన్నారు. నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారుతున్నా యని, ఇటీవల మహాదేవ పూర్ పోలీస్‌స్టేషన్‌లోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ జెడ్పీటీసీ భర్త డాన్స్‌లు చేయడం ఇందుకు నిదర్శనమ న్నారు. తమ మాట వింటూ కాంగ్రెస్ కండువా కప్పుకునే పోలీస్ అధికారులకు మాత్రమే ఇక్కడ పోస్టింగ్‌లు ఇస్తున్నారని వారన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంథని నియో జకవర్గంలోని మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం పోలీస్‌స్టేష న్‌లో ఎస్ఐ పోస్టింగ్‌కు మంత్రి సోదరుడు ముడుపులు తీసుకుని ప్రస్తుత ఎస్ఐకి పోస్టింగ్ ఇప్పించారని అన్నారు. ఇలా ఎమ్మెల్యే సోదరుడు తమకు నచ్చిన వారికి ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పించి తనపై కుట్రలు చేస్తున్నారని, అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీ

# త్తై బజార్ వసుల్లో గోల్ మాల్

### ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్) :** వనపర్తి మున్సిపాలిటీ త్తై బజార్ వేలంలో ముసుల్లో గోల్మాల్ జరుగుతున్నాయని గత కొన్ని సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు ప్రజాప్రతి నిధులతో కుమ్మక్కై తక్కువ ధరకే వేలంలో కాంట్రాక్టు దక్కించుకొని చిరు వ్యాపారులపై దండెత్తి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని అఖిలపక్క అక్షర వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు మున్సిపాలిటీకి నష్టం చేకూరు సొంత వ్యాపారస్తులతో అధిక ధరలు ముక పిండి వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు మహబూబ్నగర్ మున్సిపాలిటీలో అక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిల్ కు సూచించి, తయిబజార్ వసూళ్లను మాఫీ చేసి చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించారని అదేవిధంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ వసుళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని అలాగే వనపర్తి మున్సిపాలిటీలు త్తై బజారు వేలాన్ని, చిరు వ్యాపారులతో వసూళ్లను ఆపాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, చాలా సంవత్సరాలుగా మున్సిపాలిటీలో తయిబజార్ వేలం తక్కువగా పాడుతూ , చిరు వ్యాపారులతో సంతలో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ కొందరు మాఫియాగా తయారై మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని, అతి తక్కువ డబ్బులు మున్సిపాలిటీకి చెల్లిస్తూ బజార్లో చిరు వ్యాపారుల దగ్గర నిత్యం దౌర్జన్యంతో అధిక డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారనీ.త్తై బజారు కాంట్రాక్టర్లతో కొందరు ప్రజాప్రతినిధిలు కుమ్మక్కై తెలివిగా హరాజ్ ముందు కావాలని ఆపుతూ వారే తక్కువకు టెండర్లు వేస్తున్నారని, ఆ టెండర్లను కాన్సల్ చేసి ఆ డబ్బులు కూడా మున్సిపాలిటీయే భరించి, ఈ దోపిడిని ఆపాలని కోరుతున్నామనీ. ఈ మధ్యనే మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఇది గమనించి మహబూబ్నగర్ పట్టణంలో త్తైయ్ బజార్ వేలాన్ని రద్దు చేయించి వసుళ్ళను కూడా ఆపే విధంగా చర్యలు తీసుకున్నారని అదే విధంగా వనపర్తి లో కూడా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులను రక్షించాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఇలాగైతే మున్సిపాలిటీ లోని జలగలను వారు చేసే ఆకృత్యాలను ఆపవచ్చని మా అఖిలపక్షం డిమాండ్ చేస్తుంది

## సూపర్ 20 ఉపకార వేతనాలకు

# మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జె.ఇ.టి సూపర్ 20 స్కాలర్షిప్ కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు, తెలంగాణ రాష్ట్రంలోని పదవ తరగతి పాసయిన విద్యార్థులకు నిర్వహించిన సూపర్ 20 స్కాలర్షిప్ పరీక్షలో, పాఠశాలకు చెందిన గుండేటి భావన, మసాదే మనస్విని, అడె దీపికలు ప్రతిభ చాటి, స్కాలర్షిప్ కి ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో ముగ్గురు మోడల్ స్కూల్ విద్యార్థులు ఉండటం పట్ల ప్రిన్సిపాల్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జటధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ బృందం మోడల్ స్కూల్ కి వచ్చి భావన, మనస్విని, దీపిక లకు స్కాలర్షిప్ కిట్ ప్రిన్సిపాల్ ద్వారా అందజేశారు. ఈ స్కాలర్షిప్ ద్వారా విద్యార్థులకు రెండేండ్లు ఐ ఐ టి, జె ఇ ఇ కు ఆన్లైన్ కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుంది. జటాధరా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, అరుణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద మెరిట్ విద్యార్థులకు సహాయం చేయటమే సంస్థ ఉద్దేశమని తెలిపారు. సంస్థ బృందం ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపికన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## శ్రీధర్ బాబుపై అసత్యపు

# ఆరోపణలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్




**మంథని జూన్ 20 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ బ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాలేశ్వరం ఎస్సై భవాని సేన్ లైంగిక దాడిని పుట్ట మధు రాజకీయంగా వాడుకొని మంత్రి శ్రీధర్ బాబు శీను బాబుల పై ఆరోపణ చేయడం అర్ధరహితమని వారు అన్నారు. పెద్దపెల్లి జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ చేసినటువంటి మంత్రి పై ఆరోపణలు నిరూపించాలని లేదంటే రాజకీయ సన్యాసం తీసుకోవాలని వారు సవాల్ విసిరారు. నేర ఆరోపణలు ఉన్నటువంటి భవాని సేను మంథని నియోజక వర్గానికి రెండో ఎస్సైగా తీసుకువచ్చింది పుట్ట మధు అని ఈ లైంగిక ఘటనకు నైతిక బాధ్యత పుట్ట మధు వహించాలని వారన్నారు. 2014 తర్వాత పుట్ట మధు మంథని లో అనేక అరాచకాలకు పాల్పడ్డాడని అన్నారు . రామయ్య పల్లె గ్రామానికి చెందిన శీలం రంగయ్య లాక్ డెత్ అయితే పోలీసులకు వత్తాసు పలికాడని వారన్నారు. మంథని మధు హత్య కేసులో ఆధారాలు చెరిపివేసే ప్రయత్నం చేశాడని వారు ఆరోపించారు.10 సంవత్సరాలు అధికారంలో ఉండి చిన్న కాళేశ్వరానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకు రాలేదని మంథని ముత్తారం ఓడేటి బ్రిడ్జి నిర్మాణం చేయలేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓడేడు బ్రిడ్జ్ నాసిరకం పనులతో నిర్మించడం వల్ల నిర్మాణ దశలోనే గాలివానకు కుప్పకూలిపోయిందని వారు ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టులో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడి కాలేశ్వరం ప్రాజెక్టు ఖ్యాతిని మసక బార్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీ కాదా అని వారు ప్రశ్నించారు. పుట్ట మధును మంథని నియోజకవర్గం ప్రజలు మరిచిపోయారని మరోసారి ఈ చౌకబారు ఆరోపాణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడ్నాల శ్రీనివాస్,నూకల బానయ్య, మంథని సత్యం కుడుదుల వెంకన్న ,జనగామ నర్సింగరావు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ,హజీమ్ ఖాన్, గోటిగారి కిషన్ జి ,మద్దెల రాజయ్య, ఆర్ల నాగరాజు ,ఆరేల్లి కిరణ్ గౌడ్ కాజీపేట బాబు, రోడ్డ రాజేశ్వర్ ,గొల్లపల్లి శ్రీనివాస్, ఎరుకల సురేష్ ,అర్లనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల ఆధార్‌ను ఐఎఫ్ఎమ్ఎస్

# పోర్టల్లో నమోదు చేయాలి

### జిల్లా కోశాధికారి జాడి రాజేశ్వర్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(నినాదం న్యూస్):** జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్స్మెంట్ అధికారులందరూ తమపరిధిలో పనిచేస్తున్న ఉ ద్యోగులందరి ఆధార్ సంఖ్యను ఐఎఫ్ఎమ్ఎఎస్ పోర్టల్లో నమోదు చేయాలని జిల్లా కోశాధికారి జాడి రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందే ఐఎఫ్ఎమ్ఎస్ పోర్టల్లో నమోదు చేసి ఉంటే వారియొక్క ఆధారసంఖ్యను ఆధార్ నిజ ప్రతితో సరిచూసుకోవాలన్నారు. జూన్ మాసం జీతం బిల్లుతో పాటు ఆధార్ సంఖ్య నమోదుకు సంబంధించిన సర్టిఫికెట్ ను జతచేయాలని చెప్పారు. ఆ సర్టిఫికెట్ నమూనా సంబంధిత ఖజానా కార్యాలయాలలో లభించునని తెలిపారు. జూన్ 25 తేదీ లోగా సంబంధిత డ్రాయింగ్ అండ్ డిస్బర్స్మెంట్ అధికారులు ఈ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు.

# బండి సంజయ్‌ని కలిసిన మేయర్ యాదగిరి సునీల్ రావు

- నగర అభివృద్ధికి సహకారం అందించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కోరిన మేయర్



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పొరేటర్‌గా పని చేసి రెండు సార్లు ఎంపీగా ఎన్నికై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవిలో మొదటి సారి నగరానికి వచ్చిన బండి సంజయ్ కుమార్ ను నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం రోజు నగరంలోని మహాశక్తి దేవాలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కేంద్ర కేబినెట్ లో హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ తో నగరపాలక సంస్థ కు చెందిన స్మార్ట్ సిటీ తో పాటు ఇతర అభివృద్ధి అంశాల పై చర్చించారు. అనంతరం మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకొని పత్యేక పూజలు చేశారు. మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, నగరపాలక సంస్థలో సహచర కార్పొరేటర్‌గా పనిచేసి రెండు సార్లు కరీంనగర్ ఎంపీగా ఎన్నికై కేంద్ర కేబినెట్ లో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావాడం నగర ప్రజలకు గర్వకారణం అన్నారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా పదవి భాధ్యలు తీస్కోని మొదటి సారిగా కరీంనగర్ నగరానికి వచ్చిన బండి సంజయ్‌ని ఈ రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. కరీంన గర్‌నగరంలోని స్మార్ట్‌సిటీతోపాటు నగర పాలక సంస్థ ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సంజయ్‌తో చర్చించామని తెలిపా రు. నగరాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరినట్ల తెలి పారు. కార్య క్రమంలో కార్పొరేటర్లు జితేంధర్, బండ సుమ రమణారెడ్డి, కాసర్ల ఆనంద్ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడే ఇల్లంతకుంటకు కేంద్ర మంత్రి బండి రాక

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి శ్రేణులకు పిలుపు.
- ఇల్లంతకుంట మండల బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి.



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా సుమారు 2 లక్షల 20 వేల మెజారిటీతో గెలుపొంది, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్టమొదటి సారిగా నేడు హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రి గా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దైవ దర్శనానికి వస్తున్న బండి సంజయ్ కార్యక్రమాన్ని కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక మొట్టమొదటిసారి నియోజకవర్గంలోని అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లంతకుంట దేవస్థానానికి వస్తున్న బండి సంజయ్ కి పెద్ద ఎత్తున ఇల్లంతకుంట మండలంలోని బిజెపి శ్రేణులు తరలివచ్చి స్వాగతం తెలియజేయాలని తిరుపతిరెడ్డి కోరారు. బండి సంజయ్ కుమార్ ఇల్లంతకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నాడని, తప్పకుండా రాబోయే రోజుల్లో ఈ ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి హోదాలో బండి సంజయ్ గారు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, వారి రాక పట్ల బీజేపీ కార్యకర్తలు చాలా సంతోషిస్తున్నారని, రాబోయే రోజుల్లో మండలంలో బిజెపి పార్టీ పటిష్టతకు వారి పర్యటన దోహదపడుతుందని తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో అన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట జూన్ 20బీ(నినాదం న్యూస్) :** రాబోయే వర్షాకాలం దృష్ట్యా జమ్మికుంట నాయిని చెరువు దగ్గర జరిగే డ్రైనేజీ పనులను గురువారం జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పట్టణంలోనీ ప్రతి వార్డులో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల భాస్కర్, కల్వల దీప్తి- కిషన్ రెడ్డి,శ్రీపతి నరేశ్ , బి ఆర్ ఎస్ నాయకులు మొలుగు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష సాధనలో ముందుండాలి



**మల్యాల , జూన్ 20 (నినాదం న్యూస్)** విద్యార్థులు విద్యార్థి దశలోనే తాము అనుకున్న లక్ష్య సాధనలో ముందుండాలని మల్యాల ఎంపీపీ అగంతపు రవలి వంశీ అన్నారు. గురువారం మల్యాల మండలంలోని నూకపల్లి మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను పంపిణీ చేసిన ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరితా దేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కనుకుంట్ల జలం, మిలిటరీ శ్రీనివాస్, కట్కూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ సునీల్ రావుపై ధ్వజమెత్తిన జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు



కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్): జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు నగరంలోని ప్రెస్ భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజు ద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నగర మేయర్ అభద్రత భావంతో పదవి గండం తప్పించుకోవ డం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఉద్దేశపూర్వ కంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో బండి సంజయ్ వల్ల నగరానికి ఒక్క పైసా లాభం లేదని కేవలం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ వల్లనే నగరంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పిన మేయర్ సునీల్ రావు నేడు అవినీతి ఆరోపణలనుండి తప్పిం చుకోవడా నికి బిజెపి తీర్థం పుచ్చుకునే ఆలోచనతోనే బిజెపి పార్టీని కేంద్ర మంత్రి బండి సంజయ్ ని పొగుడుతున్నారు. మేయర్ సునీల్ రావు అవినీతి చిట్టా సిద్ధమైంది అతి త్వరలోనే నగర ప్రజలం దరికీ కరపత్రాల రూపంలో ఇంటింటికి చేరవేయడానికి అవినీతి పత్రాలు సిద్ధం చేస్తున్నాం. తీగల వంతెన, స్మార్ట్ సిటీ పనుల్లో కాకుండా భూ కబ్జాలో కూడా నగర మేయర్ సునీల్ రావు హస్తం తప్పకుండా ఉంది, సొంత బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలే ఇందుకు నిదర్శనం. మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్స్ లో సొంత పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను కాదని బండి సంజయ్ కి సపోర్ట్ చేసి రెండు రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినారని సాక్షాత్తు కార్పొరేటర్లు గుసగుసలాడుతున్నారు. రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఎక్కడి సమీక్ష సమావేశంలోనైనా సరే పాల్గొనే హక్కు రాజ్యాంగం కల్పించింది, సునీల్ రావు మాటలు రాజ్యాంగాన్ని పరిహాసం చేసే విధంగా ఉన్నాయి, అసలు సునీల్ రావుకు నగరానికి సంబంధమే లేదు బ్రతకడానికి వచ్చి పొన్నం ప్రభాకర్ చొరవతో కాంగ్రెస్ పార్టీలో పిసిసి కార్యదర్శి మార్కెట్ కమిటీ చైర్మన్గా కార్పొరేటర్ వరకు ఎదిగింది నిజం కాదా,మేయర్ సునీల్ రావుకు ముందు ముందు చూపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.. బిడ్డ సునీల్ రావు ఖబర్దార్ ఊసర వెళ్లి కన్నా వేగంగా పార్టీలు మార్చే ఘనుడివి నువ్వు మేయర్ అయిన తర్వాత చేసినటు వంటి అభివృద్ధి పై చర్చించడానికి మేమంతాసిద్ధం. కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి పొన్నం ప్రభాకర్, గతంలో ఎంపీగా ఉన్నప్పు డు అనేక నిధులు తీసుకొస్తే ఆ అభివృద్ధి తప్ప ఇప్పట వరకు చేసిన అభివృద్ధి ఏమీ లేదు, పొన్నం ప్రభాకర్‌ని విమర్శించే స్థాయి నీకు లేదు అతి త్వరలోనే నీ పదవి ఊడుతుంది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణోతు శ్రావణ్ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు సాయిరి దేవన్న, ప్రధాన కార్యదర్శి వరహాల చారి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం వేడుకలు

**విద్యార్థులకు అల్బెన్డజోల్ మాత్రలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు**



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ కొత్త పల్లి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి నందు పాఠశాల విద్యార్థులు 320 మందికి అల్బెన్డజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పీహెచ్‌సి వైద్యురాలు డాఆర్. మౌనిక ఇట్టి మాత్రలను వాడడం వల్ల కలుగు ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు ప్రారంభించగా పీహెచ్ సి వైద్యురాలు మౌనిక , ఎఎన్ఎం ఉమ, పాఠశాల మాజీ కో-ఆప్షన్ సభ్యులు భోగ సుదర్శన్ మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నులి పురుగు నివారణ మందులు పంపిణీ





- ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి
- మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు

**జమ్మికుంట జూన్ 20బీ(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండ జోల్ 48 ప్రభుత్వ పాఠశాలలు, 60 అంగన్వాడీ కేంద్రాలు 16 ప్రైవేట్ పాఠశాలలు 1ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4 ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఒకటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలోనీ పిల్లలకు ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేశారు. ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ తక్కలపెల్లి రాజేశ్వరరావు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. అలాగే పెద్దంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ శ దొడ్డే మమత ప్రసాద్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు. కాకతీయ ఈటెక్నో స్కూల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు. మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 27 వ తేదీ నాడు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చందన, బిందు, సంధ్యారాణి, మహోన్నత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మొలుగు ప్రణీత,కల్వల దీప్తి కిషన్ రెడ్డి, దిడ్డి రాము, గాజుల భాస్కర్, శ్రీపతి నరేష్, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సుధాకర్ ,సూపర్వైజర్లు రత్నకుమారి,అరుణ స్వరూప, సదానందం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

- విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి
- నులిపురుగులను పూర్తిగా నిర్మూలించాలి
- పాఠశాలల్లో సౌకర్యాలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్):** నులిపురుగులను పూర్తిగా నిర్మూలించేందుకు 1 నుంచి 19 వయస్సున్న చిన్నారులు, విద్యార్థు లందరికీ వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నులిపురుగుల వల్ల అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు శుభ్రత పాటించాలని, చేతులు, కాళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. అపరిశుభ్రంగా ఉండడం వల్లే అనారోగ్య సమస్యలు తరుచూ వస్తుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. గురువారం మాత్రలు వేసుకుని వారు ఈనెల 27వ తేదీన వేసుకోవాలని పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని వ్యాసం రాయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా చక్కగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మేయర్ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈవో జనార్ధన్ రావు, డీఐఓ సాజిదా అతహరి, సల్ల రవీందర్, కార్పొరేటర్లు బండారి వేణు, కచ్చు రవి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నాజియా ఫాతిమా, ఎంఈఓ మధుసూదనా చారి, ఆర్బీఎస్ కే డాక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**శానిటేషన్ నిర్మాణ తీరుపై అసంతృప్తి.. రోగులకు మెరుగైన వైద్యం అందించాలి**



**జగిత్యాల,జూన్ 20(నినాదం న్యూస్):** రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ జగిత్యాల జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి సందర్శన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు ఆపరేషన్ థియేటర్, మేల్, ఫిమేల్ వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, క్యాన్సర్ రోగుల చికిత్స కేంద్రాన్ని, వయో వృద్ధుల ఫిజియో థెరపీ సేవ కేంద్రంలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ జీవనాధార మందుల దుకాణం ఏర్పాటుపై వైద్యులను అడిగి తెలుసుకుని వెంటనే తొలగిం చాలని సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఆర్.ఎం.ఓ. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## త్వరలో కళ్యాణ లక్ష్మి పారితోషకం పెంపు

### ఎమ్మెల్యే సత్యం



**మల్యాల ,జూన్ 20 (నినాదం న్యూస్)** తెలంగాణలో ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పారితోషకం త్వరలో పెంచనున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. గురువారం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఆయన లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పారితో షాదీ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడబిడ్డ ఆనందంగా ఉండాలంటే ముఖ్యమంత్రి లక్ష్మని అందుకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అగంతపు రవలి వంశీధర్, కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి నాయకులు వీరబత్తిని శోభారాణి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్ ,ప్రకాష్ రెడ్డి, తాటిపాముల జగదీశ్వర్, నక్క అనిల్ యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, హరినాథ్, దూడం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ప్రణవ్

**పరామర్శించిన నియోజకవర్గం ఇంచార్జ్**



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్):** వీణవంక మండలం లోని పలు గ్రామాలలో ఇటీవల మరణిం చిన కుటుంబాల తోపాటు బాధిత కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ హుజరా బాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడి తల ప్రణవ్. గురువారం మండలం లోని ఘనుముక్కుల గ్రమంలో ఇటీవల మరణించిన పెండ్యాల మల్లా రెడ్డి, గాజుల అంకుస్, ఇటీవల అనారోగ్యానికి గురి అయిన ఎండీ నసీరొద్దీన్ కూతురు హర్షిన్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. హర్షిన్ ఆరోగ్య పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారి కుటుంబ సభ్యులకు వివరించారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, చదువు జై పాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి,మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, కొండల్ రెడ్డి,ఎండి రషీద్, ఎండి సలీం, మోహన్ రెడ్డి, మద్దుల ప్రశాంత్, సంపత్ రెడ్డి,తదితరులు పాలుగోన్నారు

## నేటి సమాజంలో శరణార్థులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు

**అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో జాతీయ శరణార్థుల దినోత్సవం వేడుకల్లో నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్ ):** ప్రపంచంలో మానవాళికి అన్ని రకాలుగా సహాయపడాలని ప్రత్యేకంగా ఆహారం వస్త్రాలను అందించడంలో ప్రధాన పాత్ర పోషించి ఖ్యాతి గడించడమే కాకుండా అత్యుత్తమ జీవనాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతీయ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి సమాజంలో శరణార్థులు నిర్లక్ష్యానికి గురైనారని వారి పట్టింపు ఎవరికి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని. ఇలా వ్యవహరించడం చాలా విచారకరమని తెలుపుతూ ప్రతి ఒక్కరు శరణార్థులకు ఆపన్నహస్తం అందించి సేవలో ముందంజలో ఉండాలని తెలిపారు. నేడు ప్రతి ఒక్కరు తీరిక లేకుండా పలు కార్యకలాపాలలో పాల్గొనడంతో శరణార్థులకు ఎటువంటి వసతులు దొరకడం లేదని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది శరణార్థులు ఉన్నారని వారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారని చెప్పారు. ఐక్యరాజ్య సమితి వారు సైతం శరణార్థులకు తగు గుర్తింపునివ్వడం ద్వారా వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తు ప్రతి ఒక్కరు శరణార్థులకు చేయూతనివ్వడంతో పాటు వారి అభివృద్ధికి పలు వనరులను అందించి సహాయపడాలని కోరారు. విద్యార్థులకు సమాజంలో పలు సమస్యలను ఎదురుకుంటున్న నిర్లక్ష్యానికి గురైన శరణార్థుల గురించి తెలియజేయడానికై పలు కార్యక్రమాలని రూపొందించినట్లు చెప్పారు. ప్రభుత్వం వారు వారి శ్రేయస్సుకై పలు నిధులను కేటాయించారని సలహాలను ఇస్తున్నారని తెలుపుతూ ప్రతి ఒక్కరు వారి అభివృద్ధికై చేయూతనివ్వడమే కాకుండా తగు సూచనలు చేయాలని కోరారు. నేడు ప్రపంచంలోని యువత వివిధ అసాంఘీక శక్తులకు భానిసలవుతు కనీసంగా మాట్లాడలేకపోతున్నారని విచారం వ్యక్తం చేస్తు మాట్లాడారు. యువత ప్రజలు శరణార్థులు ఎదురుకుంటున్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లి వారి శ్రేయస్సుకై సమస్యల పరిష్కారినికై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆదర్శంగా జీవనాన్ని కొనసాగించి ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అవని


## తిన్నది అరగడంలేదా? ఈ ప్రత్యేక షర్బత్ ఓ గ్లాసుడు లాగించారంటే



వర్షాకాలం ప్రారంభమైనా చాలా చోట్ల ఇంకా మండే ఎండలు తగ్గడం లేదు. విపరీతమైన వేడిలో తిన్న ఆహారం కూడా సరిగా జీర్ణం కాదు. దీనికి తోడు డీహైడ్రేషన్ సమస్య కూడా వెంటాడుతుంది.అందుకే భోజనం చేసిన తర్వాత ఈ షర్బత్ తీసుకుంటే జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. శరీరం కూడా తాజాగా ఉంటుంది.కీర దోస జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. అందుకే చాలా మంది కీర దోస భోజనంతో పాటు తీసుకుంటారు. లేదంటే భోజనం తర్వాత అయినా సలాడ్‌గా తింటారు. ఈ కీర దోసతో బాడీ కూలింగ్ షర్బత్‌ను తయారు చేసుకుంటే జీర్ణసమస్యలు ఇట్టే మాయం అవుతాయి.కీర దోస షెర్బత్ చేయడానికి.. తరిగిన కీర దోస ముక్కలు, నిమ్మకాయ, నీరు, రుచికి చక్కెర, కొద్దిగా అల్లం, కాస్తింత ఉప్పు తీసుకోవాలి. కీర దోస పరిమాణం కొంచెం ఎక్కువగా ఉంటే మంచిది. ఉదాహరణకు 250 మిల్లీలీటర్ల నీటికి కనీసం 2 మీడియం సైజు కీర దోస తీసుకోవాలి.ముందుగా కీర దోస బాగా కడిగి, తొక్క తీసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. కీర దోస పొట్టు లేకుండా చూసుకోవాలి. నిమ్మకాయ తొక్కను కూడా తీసెయ్యాలి. ఇప్పుడు నీళ్ళు, కీర దోస, నిమ్మకాయలను కలిపి బ్లెండర్‌లో వేసి బాగా కలపాలి. ఇందులో అల్లం, కాస్తింత ఉప్పు, చక్కెరను కూడా వేసుకోవాలి.కలిపిన మిశ్రమాన్ని వడకట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి. కాస్త చల్లగా మారిన తర్వాత గ్లాసులో పోసి ఐస్ క్యూబ్స్ తో గార్నిష్ చేసి సర్వ్ చేసుకుంటే రెడీ అయిపోయినట్లే. ఇది రుచిగా ఉండటంతోపాటు జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది. పైగా శరీరంలో నీటి సమతుల్యతను కూడా నిర్వహిస్తుంది.



# బొడ్డుతాడు బ్లడ్ బ్యాంకులు అంటే ఏమిటి?



**ఇవి ప్రైవేట్‌లో అందుబాటులో ఉండగా, ప్రభుత్వంలో ఎందుకు లేవు**

బొడ్డు తాడు బ్లడ్ బ్యాంకులు అంటే ఏంటి?తల్లి కడుపులో ఉన్న బిడ్డ బొడ్డు తాడు నుండి పోషకాహారం, ఆక్సిజన్ పొందుతుంది. బిడ్డ పుట్టిన తర్వాత బొడ్డు తాడు వల్ల ఉపయోగం లేదని చాలా మంది అనుకుంటారు.కానీ అది అలా కాదు. ఈ బొడ్డు తాడును బ్లడ్ బ్యాంక్‌లో భద్రపరచవచ్చు. ఇందులో ఉండే రక్తం అనేక వ్యాధులను నయం చేస్తుందని కూడా చెబుతున్నారు నిపుణులు. బొడ్డు తాడులో ఉండే స్టెమ్ సెల్ రక్తంతో రక్త సంబంధిత వ్యాధులను నయం చేయవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. దీని వల్ల బ్లడ్ క్యాన్సర్, సికిల్ సెల్ అనీమియా, రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను నయం చేయవచ్చు. పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయం మెడికల్ సెంటర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వారు తాడు రక్తపు మూలకణాలతో 40 కంటే ఎక్కువ మంది పిల్లల జన్యుపరమైన వ్యాధులకు విజయవంతంగా చికిత్స చేసినట్లు పేర్కొన్నారు.విదేశాల్లో గత కొన్నేళ్లుగా బొడ్డు తాడును బ్యాంకుల్లో డిపాజిట్ చేసే ట్రెండ్ పెరుగుతోంది. అమెరికా, యూరప్ వంటి దేశాల్లో కార్డ్ బ్యాంక్ సౌకర్యం అందుబాటులో ఉంది. అమెరికాలో, బొడ్డు తాడును త్రాడు బ్లడ్ బ్యాంక్‌లో ఉంచడానికి సంవత్సరానికి సుమారు 200 ఛార్జ్ చేయబడుతుంది. ఇది దాత, అతని కుటుంబానికి బొడ్డు తాడును సురక్షితంగా ఉంచుతుంది. సెల్ ట్రయల్ డేటా ప్రకారం, అమెరికాలో 3 నుండి 4 శాతం జంటలు బిడ్డ పుట్టిన తర్వాత బొడ్డు తాడును బ్యాంకులో భద్రంగా ఉంచుతున్నారు. ఈ ధోరణి ఫ్రాన్స్‌లో కూడా పెరిగింది. అయితే ఈ సంఖ్య 1 శాతం కంటే తక్కువ.

భారతదేశంలో కూడా కార్డ్ బ్లడ్ బ్యాంక్ సౌకర్యం ఉందా?

బొడ్డు తాడు రక్తాన్ని నిల్వ చేయడానికి భారతదేశంలో బొడ్డు తాడు రక్త బ్యాంకులు కూడా ఉన్నాయి. ఈ సదుపాయం కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో అందుబాటులో ఉంది. కానీ ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే కార్డ్ బ్లడ్ బ్యాంకులు ఉన్నాయి. కానీ పిల్లల బొడ్డు తాడు అనేక వ్యాధులను నయం చేస్తుందని పేర్కొన్నప్పుడు, దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ సౌకర్యం ఎందుకు అందుబాటులో లేదు? సమాధానం నిపుణుల నుంచి తెలుసుకుందాం. దీని గురించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జూనియర్ డాక్టర్ నెట్‌వర్క్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ ఇంద్రనీల్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. బొడ్డు తాడు వల్ల కలిగే ప్రయోజనాలు, దాని ద్వారా వచ్చే వ్యాధుల చికిత్స గురించి భారతదేశంలో ప్రజలకు తెలియదు. 1 శాతం మంది కూడా బొడ్డు తాడును బ్యాంకులో సురక్షితంగా ఉంచడానికి ఇష్టపడరు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పని కూడా చేయలేకపోతున్నది. ఈ సదుపాయం కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో ఖచ్చితంగా అందుబాటులో ఉంది. కానీ అక్కడ కూడా చాలా తక్కువ మంది మాత్రమే త్రాడు రక్తాన్ని బ్యాంకులో ఉంచాలనుకునేవారు. తాడు బ్లడ్ బ్యాంక్ తయారీకి అయ్యే ఖర్చు చాలా ఎక్కువ అంటే కోట్లల్లో ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే దానిని సురక్షితంగా ఉంచడానికి ప్రజలు ఇష్టపడరు. కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ సౌకర్యం లేదు.

కార్డ్ బ్లడ్ బ్యాంకింగ్ అంటే ఏమిటి?

కార్డ్ బ్లడ్ బ్యాంకింగ్‌లో బొడ్డు తాడు రక్తాన్ని నిల్వ చేయడం ఉంటుంది. తద్వారా ఇది భవిష్యత్తులో ఒక వ్యక్తి లేదా ఆమె కుటుంబానికి ఉపయోగించబడుతుంది. రక్తం, రోగనిరోధక వ్యవస్థల వ్యాధులకు చికిత్స చేయడంలో తాడు రక్తం అవసరం 1990ల మధ్యకాలంలో తెరపైకి వచ్చింది. అప్పటి నుండి, బొడ్డు తాడు రక్తాన్ని సమర్థవంతంగా నిల్వ చేయడానికి, ఉపయోగించే మార్గాలు వేగంగా అభివృద్ధి చెందాయి. నేడు తాడు రక్త కణాలు రక్తం, రోగనిరోధక వ్యవస్థ సంబంధిత జన్యు వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తున్నారు.కార్డ్ బ్లడ్ బ్యాంక్‌లో బొడ్డు తాడును భద్రపరచడానికి ప్రతి సంవత్సరం 40 నుండి 60 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని సప్దర్‌జంగ్ ఆసుపత్రిలోని గైనకాలజీ విభాగంలో డాక్టర్ సలోని చద్దా చెప్పారు. ప్రతి సంవత్సరం ఇంత మొత్తం చెల్లించాలని ప్రజలు కోరుకోవడం లేదు. భారతదేశంలోని ప్రైవేట్ సంస్థలలో కార్డ్ బ్లడ్ అందుబాటులో ఉంది. అయితే అక్కడ ఏ రోగి అయినా త్రాడు రక్తంతో చికిత్స పొందారా అనేది ఇప్పటికీ పరిశోధనా అంశమే.

**శాస్త్రీయ ఆధారాలు లేవు:**

ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ కూడా కార్డ్ బ్లడ్ వాడకాన్ని సమర్థించడం లేదని ఢిల్లీలోని సీనియర్ వైద్యుడు డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. భవిష్యత్తులో ఇది ఉపయోగించబడుతుందనే ఆశ చాలా తక్కువగా ఉందని అకాడమీ పేర్కొంది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వ సంస్థల్లో అలాంటి బ్యాంకులు లేవు. దేశంలో దాదాపు 22 ప్రైవేట్ సంస్థలు కార్డ్ బ్లడ్ బ్యాంకులను కలిగి ఉన్నాయి. బొడ్డు తాడు రక్తాన్ని భద్రపరచడానికి ఇప్పటివరకు ఎటువంటి శాస్త్రీయ ఆధారం లేదని %×జవీ=% కూడా చెబుతోంది. ఈ బొడ్డు తాడు రక్తం అనేక వ్యాధులను నయం చేస్తుందనే వాదన కూడా సరైనది కాదు. అటువంటి పరిస్థితిలో బొడ్డు తాడు ప్రకటనల ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా వ్యాధులను నయం చేస్తుందని ఆ ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లు తప్పుదారి పట్టించవచ్చని ఐసీఎంఆర్ చెబుతోంది.

## అందం, ఆరోగ్యం పెంచే రాగులు.. ఇలా వాడితే అద్భుతం చూస్తారు.!



మన శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలను అందించే సిరి ధాన్యాలలో రాగులు కూడా చాలా ముఖ్యమైనవి. వీటితో చాలా మంది చాలా రకాల పదార్థాలను చేసుకుని తింటుంటారు.రాగుల్లో క్యాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉండేందుకు సహాయపడుతుంది. దానిలోని కాల్షియం పిల్లల సక్రమ ఎదుగుదలకు తోడ్పడుతుంది. వయస్సు పెరిగే వారికి కూడా ఇందులోని కాల్షియం బాగా సహాయపడుతుంది. ఇంకా మహిళలు ఎముకల పటుత్వానికి రాగులతో తయారు చేసిన రాగి మాల్ట్‌ను తాగడం మంచిది. రాగులతో కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.రాగి మాల్ట్ ఎముకల పటుత్వానికి ధాతువుల నిర్మాణానికి తోడ్పడుతుంది. రాగి జావను తాగితే మన శరీరానికి శక్తి లభిస్తుంది. అలాగే రాగుల్లో ఉండే పోషకాలు కూడా మనకు అందుతాయి. ముఖ్యంగా ప్రోటీన్లు, ఏ, బి, సి విటమిన్లు, మినరల్స్ అందుతాయి. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. రాగుల్లో అమినో యాసిడ్స్ వీటిన ట్రిప్టోఫాన్ అనే అమినోఆమ్లం కలిగి ఉండటం వల్ల రాగులు ఆకలి తగ్గిస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. రాగిపిండితో తాయారు చేసే ఆహారాలు తీసుకోవడం వల్ జీర్ణక్రియను నిదానం చేస్తుంది. గుండె బలహీనత, ఉబ్బసం తగ్గిస్తుంది.వృద్ధాప్యంలో వున్న వారు రాగులతో తయారు చేసిన ఆహార పదార్థాలను భుజించడం వల్ల శరీరానికి బలం, శక్తి చేకూరుతాయి. రాగులను నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే వల్ల శరీరానికి బలం, శక్తి చేకూరుతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రావు. చర్మం కాంతివంతంగా, మృదువుగా ఉంటుంది. ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉండడం వల్ల రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. మధుమేహ వ్యాధికి రాగులతో చేసిన ఆహార పదార్థాలు, రాగుల గంజి, పాలల్లో కలిపి తింటే చక్కని ఔషధంగా పనిచేస్తుంది.ఫింగర్ మిల్లెట్ ఫైటోకెమికల్స్ జీర్ణ ప్రక్రియ తగ్గించడానికి సహాయపడుతుంది. దాంతో మధుమేహగ్రస్తుల్లో చక్కరస్థాయిలు నియంత్రించడానికి సహాయపడుతుంది. హై బ్లడ్ ప్రెజర్ తో బాధపడుతున్నట్లైతే మరియు ఇతర కరోనరీ వ్యాధులతో బాధపడుతున్నట్లైతే ఫైబర్ పుష్కలంగా ఉన్నటువంటి రాగులు బాగా సహాయపడుతాయి.



## వేలల్లో పెట్టుబడితో లక్షల్లో రాబడి..



**ఆ ప్రత్యేక పెట్టుబడి పథకంతోనే సాధ్యం**

మారుతున్న కాలంలో పెరుగుతున్న ఖర్చులు ఆడపిల్లల తల్లిదండ్రులకు కొత్త ఆందోళనను కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఆడపిల్ల భవిష్యత్ కోసం కోసం పెద్ద కలలు కంటారు.ఆమెకు విద్యాబుద్ధులు నేర్పించి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని ఆరాటపడుతూ ఉంటారు. అదే సమయంలో తమ కుమార్తె వివాహాన్ని కూడా ఒక ముఖ్యమైన బాధ్యతగా భావిస్తారు. అయితే రెండు ప్రయోజనాల కోసం ఒక పెద్ద మొత్తం అవసరం. అయితే ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి నెలనెలా క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే ఆడపిల్ల పెళ్లీడుకు వచ్చేసరికి పెద్ద మొత్తంలో రాబడి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులను పెట్టుబడి వైపు ప్రోత్సహించేలా సుకన్య సమృద్ధి యోజన పథకం పేరుతో ప్రత్యేక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రూ. 12,500 నెలవారీ పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయంలో రూ. 70 లక్షలు వస్తాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి వివరాలను తెలుసుకుందాం.సుకన్య సమృద్ధి యోజన అనేది ఆడపిల్లల విద్య మరియు వివాహానికి ఉద్దేశించిన చిన్న పొదుపు పథకం. పోస్ట్ ఆఫీస్ ఎస్ఎస్‌వై స్కీమ్ 8.2 శాతం వడ్డీ రేటును వార్షికంగా లెక్కించి, సమ్మేళనం చేస్తుంది. పది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్ల పేరు మీద సంరక్షకుడు ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 250 పెట్టుబడితో ఎస్ఎస్‌వై ఖాతాను తెరవవచ్చు. ఓ ఆర్థిక సంవత్సరంలో గరిష్ట డిపాజిట్ పరిమితి రూ. 1.50 లక్షలుగా ఉంటుంది. ఒక నెలలో లేదా ఆర్థిక సంవత్సరంలో ఎన్ని డిపాజిట్లు అయినా చేసే అవకాశం ఉంటుంది.ఈ పథకం కోసం లాక్-ఇన్ వ్యవధి 15 సంవత్సరాలుగా ఉంటుంది. 15 ఏళ్లు పూర్తయిన తర్వాత బాలికకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత లేదా 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఎవరైనా డబ్బు తీసుకోవచ్చు. ఖాతా తెరిచిన తేదీ నుంచి 21 సంవత్సరాల తర్వాత లేదా ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి సమయంలో మూసివేయవచ్చు.

రూ.70 లక్షల రాబడి ఇలా

మీరు మీ ఆడపిల్ల కోసం రూ. 70 లక్షల ఫండ్‌ని లక్ష్యంగా పెట్టుకుంటే మీరు నెలకు రూ. 12,500 లేదా ఆర్థిక సంవత్సరంలో రూ. 1,50,000 పెట్టుబడి పెట్టాలి. 15 సంవత్సరాలలో, మీ మొత్తం పెట్టుబడి రూ. 22,50,000 అవుతుంది. 8.20 శాతం వడ్డీ రేటుతో, మీరు 46,77,578 రాబడిని పొందుతారు. అంటే మెచ్యూరిటీ సమయంలో, మీరు మొత్తం రూ. 69,27,578 లేదా దాదాపు రూ. 70 లక్షలు పొందవచ్చు.

## ఉచితంగా క్రెడిట్ కార్డు.. మంచిదేనా?



క్రెడిట్ కార్డులతో ప్రత్యేకమైన వెసులుబాటు ఉంటుంది. అది వాడుతున్న వారికి బాగా అవగాహన ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడటమే కాకుండా దాని ద్వారా వచ్చే క్యాష్ బ్యాక్స్, ఆఫర్లు, రివార్డు పాయింట్లు వంటివి అదనపు ప్రయోజనాలు వినియోగదారులకు అందుతాయి.దీంతో ఈ క్రెడిట్ కార్డుల వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. అయితే ప్రతి క్రెడిట్ కార్డుకు జాయినింగ్ ఫీజుతో పాటు యాన్యువల్ ఫీజులు కూడా ఉంటాయి. అవి క్రెడిట్ కార్డులు జారీ చేసే సంస్థలను బట్టి మారుతుంటాయి. అయితే ఇటీవల కాలంలో లైఫ్ టైం ఉచిత క్రెడిట్ కార్డులను పలు సంస్థలు జారీ చేస్తున్నాయి. దీంతో అవి మరింత ఆకర్షణీయంగా మారాయి. ఈ క్రమంలో అసలు లైఫ్ టైం ఫ్రీ క్రెడిట్‌కార్డు అంటే ఏమిటి? దాని వల్ల ప్రయోజనాలు ఏంటి? గమనించుకోవాల్సిన అంశాలు ఏమిటి? తెలుసుకుందాం రండి..

**జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్ అంటే..**

జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్ అనేది దాని మొత్తం పదవీకాలంలో వార్షిక రుసుము లేదా పునరుద్ధరణ చార్జీని విధించదు. కొన్ని వందల నుంచి అనేక వేల రూపాయల వరకు ఉండే వార్షిక రుసుముతో తరచుగా వచ్చే సంప్రదాయ క్రెడిట్ కార్డ్‌ల మాదిరిగా కాకుండా, ఈ కార్డ్‌లు క్రెడిట్ సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి ఎటువంటి రుసుము ఉండదు.

**జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్‌ల ప్రయోజనాలు..**

**ఖర్చు పొదుపు:** వార్షిక రుసుము లేకపోవడంతో ఇది వినియోగదారులకు మేలు చేస్తుంది. ఎక్కువ కాలం వినియోగించే కార్డ్ హోల్డర్‌లకు గణనీయమైన మొత్తంలో డబ్బును ఆదా చేస్తుంది. ఇది ఖర్చులను తగ్గించాలనుకునే వ్యక్తులకు ఇటువంటి కార్డ్‌లను అనువైనదిగా చేస్తుంది.

**క్రెడిట్‌కు యాక్సెస్:** రుసుము లేకుండా ఉన్నప్పటికీ, ఈ కార్డ్‌లు తరచుగా గణనీయమైన క్రెడిట్ పరిమితులకు యాక్సెస్‌ను అందిస్తాయి. వినియోగదారులు తమ నగదు ప్రవాహాన్ని మరింత సమర్థంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి.రివార్డ్‌లు, ఆఫర్‌లు: అనేక జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్‌లు క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్‌లు, షాపింగ్, డైనింగ్, ట్రావెల్ వంటి వివిధ వర్గాలపై డిస్కౌంట్‌లతో సహా ఆకర్షణీయమైన రివార్డులను ఇవి అందిస్తాయి.క్రెడిట్ హిస్టరీని రూపొందిస్తాయి: క్రెడిట్ కార్డ్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించడం అనేది ఒకరి క్రెడిట్ స్కోర్‌ను నిర్మించడానికి లేదా మెరుగుపరచడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి. జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్‌లు వార్షిక రుసుము అదనపు ఖర్చు లేకుండా ఈ అవకాశాన్ని అందిస్తాయి.

**అదనపు ప్రయోజనాలు:** ఈ కార్డ్‌లు ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపులు, ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లకు ఉచిత యాక్సెస్, బీమా కవర్లు, భాగస్వామి వ్యాపారులతో ప్రత్యేకమైన డీల్‌లు వంటి కాంప్లిమెంటరీ ప్రయోజనాలతో కూడా వస్తాయి

**వీటిని గమనించుకోండి..**

**మీ ఖర్చులు..** క్రెడిట్ కార్డుల్లో అన్నీ ఒకేరకమైన ప్రయోజనాలను అందించవు. ఒక్కో ఒక్కో రకమైన ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే మీరు ఎక్కడ ఎక్కువ ఖర్చు చేస్తారో దానిపై అధిక ఆఫర్లను అందించే క్రెడిట్ కార్డులను తీసుకోవాలి.

వడ్డీ రేట్లు: కార్డ్ రుసుము లేనిది అయినప్పటికీ, బాకీ ఉన్న నిల్వలపై వడ్డీ రేట్లపై శ్రద్ధ వహించండి. అధిక-వడ్డీ రేట్లు వార్షిక రుసుము లేని ప్రయోజనాలను తిరస్కరించవచ్చు.

**వార్డ్స్ ప్రోగ్రామ్:** మీ జీవనశైలికి అనుగుణంగా ఉండే రివార్డ్ ప్రోగ్రామ్‌తో కార్డ్ కోసం చూడండి. పాయింట్ల సిస్టమ్, రిడెంప్షన్ ఎంపికలు, సంపాదించిన పాయింట్‌లపై ఏవైనా పరిమితులు లేదా గడువు తేదీలను మూల్యాంకనం చేయండి.

**అదనపు రుసుములు:** మీ ఖర్చులను పెంచే ఆలస్య చెల్లింపు రుసుములు, విదేశీ లావాదేవీల రుసుములు, నగదు ముందస్తు రుసుము ఇతర ఛార్జీల కోసం తనిఖీ చేయండి.

**కస్టమర్ సర్వీస్:** మంచి కస్టమర్ సర్వీస్ కీలకం. కార్డ్‌ను అందించే బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ సమస్యలను సమర్థంగా పరిష్కరించడంలో ఖ్యాతిని కలిగి ఉందని నిర్ధారించుకోండి.

## వచ్చే బడ్జెట్‌లో వారికి తీపి కబురు రానుందా..? కేంద్రం ప్లాన్ ఏంటి?

వచ్చే నెలలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నారు.ప్రతి బడ్జెట్‌కు ముందు దేశంలోని ప్రజలు ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నప్పటికీ, ఈ బడ్జెట్‌తో సామాన్యులకు గొప్ప ఉపశమనం లభిస్తుందని అంచనాలు ఉన్నాయి. నిజానికి ఇప్పుడు బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి ఆదాయపు పన్ను మినహాయింపుకు సంబంధించిన ఎంపికలను ఆర్థిక మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిశీలిస్తోంది. మధ్యతరగతి ప్రజలే దేశాభివృద్ధికి చోదకమని, వారి సంక్షేమం, సౌకర్యమే మా ప్రాధాన్యత అని ప్రధాని మోదీ ఇటీవల ప్రసంగించారు.

**బడ్జెట్‌కు ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం**



అటువంటి పరిస్థితిలో ఈ బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం నుండి ఆదాయపు పన్ను మినహాయింపును ఉద్యోగులు ఆశిస్తున్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాల ప్రకారం.. ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో మార్పులు చేయవచ్చు. ఏటా రూ.15 నుంచి 17 లక్షల ఆదాయం ఉన్న వారి ఆదాయపు పన్ను రేట్లను తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. కొత్త పన్ను విధానంలోకి మరింత మందిని తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.గత హయాంలో మోడీ ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రారంభించగా, కొత్త పన్ను విధానాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం నిరంతరం మార్పులు చేర్పులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త పన్ను విధానంలో సంవత్సరానికి రూ. 15 నుండి 17 లక్షల వరకు సంపాదిస్తున్న వారికి తక్కువ పన్ను నిబంధనను ఏర్పాటు చేస్తే, అది పెద్ద ఎత్తున ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంది.కొత్త పన్ను విధానంలో ప్రభుత్వం రూ.7 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం గమనార్హం. పాత పన్ను విధానం ప్రకారం, రూ. 5 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. దీని తర్వాత రెండింటిపై రూ. 50 వేల స్టాండర్డ్ డిడక్షన్ కూడా వర్తిస్తుంది. అంటే కొత్త పన్ను విధానంలో రూ.7.50 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

**కొత్త పన్ను విధానం ఆదాయపు పన్ను స్లాబ్‌లు:**

కొత్త పన్ను విధానంలో రూ. 0-3 లక్షల వార్షిక జీతంపై పన్ను లేదు. దీని తర్వాత రూ.3 నుంచి 6 లక్షల ఆదాయంపై 5%, రూ.6 నుంచి 9 లక్షల ఆదాయంపై 10%, రూ.9 నుంచి 12 లక్షల ఆదాయంపై 15%, రూ.12 నుంచి 15 లక్షల ఆదాయంపై 20% పన్ను విధించబడుతుంది. 15 లక్షల కంటే ఎక్కువ ఆదాయంపై 30%.

మార్కెట్

తెలుగు రాష్ట్రాల్లో

## జియో ప్రభంజనం..

**కొత్తగా 1.56 లక్షలకుపైగా కస్టమర్లు**




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో తెలుగు రాష్ట్రాల్లో ప్రభంజనం సృష్టిస్తోంది. రోజురోజుకీ సరికొత్త కస్టమర్లతో జియో దూసుకుపోతోంది. వినియోగదారులను ఆకట్టుకోవడంలో జియోనెట్‌వర్క్ దూసుకుపోతోంది.ట్రాయ్ విడుదల చేసిన తాజా టెలికాం చందాదారుల గణాంకాల ప్రకారం, రిలయన్స్ జియోలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 1.56 లక్షలకు పైగా కస్టమర్లు కొత్తగా వచ్చి చేరారు.ట్రాయ్ గణాంకాల ప్రకారం ఏప్రిల్ నెలలో జియో అత్యధికంగా 1,56,296 మంది మొబైల్ చందాదారులను చేర్చుకుంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో జియో కస్టమర్ల సంఖ్య ఏప్రిల్ నెలాఖరి నాటికి 3.29 కోట్లకు చేరుకుంది. ఇదే నెలలో ఎయిర్టెల్ లో 55 వేల మంది కొత్త మొబైల్ చందాదారులు చేరారు. మరోవైపు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లో భారీగా 2.57 లక్షల మంది కస్టమర్లను కోల్పోయింది. వోడాఐడియా కూడా 23,456 మంది కస్టమర్లను కోల్పోయింది.ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా కూడా జియో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. జియో లో 26.8 లక్షల మంది కొత్త చందాదారులు చేరారు. ఈ గణాంకాల ప్రకారం ఏప్రిల్ 2024 నాటికి దేశంలో మొత్తం జియో మొబైల్ కస్టమర్ల సంఖ్య 47.24 కోట్లకు చేరుకుంది. 7.52 లక్షల కొత్త కస్టమర్లు, 26.75 కోట్ల మొత్తం కస్టమర్లతో ఎయిర్టెల్ తర్వాత స్థానంలో ఉంది. దేశీయంగా మొత్తం టెలికాం యూజర్ల సంఖ్య ఏప్రిల్ నాటికి 120 కోట్లు దాటడం విశేషం.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టే పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయంలోని వివిధ విభాగాలు,ప్రజాపాలన కౌంటర్లను ఆయన పరిశీలించి మున్సిపల్ సెక్షన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక సిబ్బందితో మాట్లాడుతు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపా లన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందేవిధంగా అధికారులు ప్రతి దరఖాస్తు, జతపరిచిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించా లని,ప్రతి రోజు అన్ని వార్డులలో ఇంటింటి నుండి తడి,పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు.ముఖ్యంగా వీధి దీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని,వర్షాకాలంలో పట్టణంలో మొక్కలు నాటేందుకు కార్యచరణ రూపొందించాలని తెలిపారు.అనంతరం నూతనంగా నిర్మాణం జరుగుతున్న సమీకృత కూరగాయలు, మాంసపు మార్కెట్‌ను సందర్శించి ఫ్లాట్ ఫాం లు,పరిసరాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మున్సిపల్ ఎఈ సందీప్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## బిజెపి కేంద్ర మంత్రి బండిని కలిసిన బిజెపి శ్రేణులు



**సుల్తానాబాద్, జూన్ 20 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి పదవి చేపట్టి మొదటిసారి కరీంనగర్ వచ్చిన సంద ర్భముగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ ఎన్ సి వనజా,ప్రధాన కార్యదర్శి గజ బింకర్ పవన్, పార్లమెంట్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గుడ్ల వెంకటేష్, ఛత్రపతి శివాజీ అధ్య క్షులు ఎంగందుల సతీష్, బిజెపి సీనియర్ నా యకులు చిట్టవేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి



**కాగజ్ నగర్ జూన్ 20 (నినాదం న్యూస్):** కొమరం భీమ్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు.సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని లారీ చౌరస్తాలో రోడ్డు వేశారు. కానీ స్పీడ్ బ్రేకర్లు వేయడం మర్చిపోయారన్నారు. స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా తరచూ యాక్సిడెంట్లు అవుతున్నాయన్నారు.సిపిఎం పార్టీగా గతంలో అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. రోజుకు కనీసం ఒకటి లేదా రెండు యాక్సిడెంట్లు అవుతున్నాయన్నారు.అవసరం లేని చోట సిర్ సిల్క్ వెళ్లే రోడ్డుకి కేవలం 500 మీటర్ల కి 10 స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు, కానీ అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు వేయలేదన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.వెంటనే అధికారులు స్పందించి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలైన రాజీవ్ గాంధీ చౌరస్తా, లారీ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తాలలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## రాయితీ యూరియా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాయితీపై యూరియా కేంద్రాన్ని, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రారంభించారు. ఈ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు దీనిని వినియోగించుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మల్లికార్జున యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, రైతు నాయకులు నారా ఆశన్న,సుంకరి పెంటు మండలం ఏఈఓ చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెలకొన్న సమస్యలు కలెక్టర్‌కు తెలియజేసిన నాయకులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లాలో రియల్ ఎస్టేట్ మాఫియా పెట్రేగి పోతుందని,వారికి కొంతమంది స్థానిక మున్సిపాలిటీ, పంచాయతి, రెవెన్యూ అధికారులు సహకరిస్తు ప్రభుత్వ భూముల కబ్జాకు సహకరిస్తున్నారని స్థానిక స్వచ్ఛంద పౌర సేవా సంస్థ సభ్యులైన అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య,ప్రధాన కార్యదర్శి,బిజెపి సీనియర్ నాయకుడు తులా మధుసూదన్ రావులు తెలిపారు.

మంచిర్యాల జిల్లాకు నూతన కలెక్టర్‌గా నియమించబడి బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా ఆయనను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి,మొక్క బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు కలెక్టర్ మాట్లాడుతు మంచిర్యాల పట్టణంలో ఉన్న చెరువుల పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉన్నాయని వాటిని కాపాడే నాధుడే కరువయ్యా డని,వాటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కలెక్టర్ ను వారు కోరారు.ఇప్పటికే కోర్టులలో ఉన్న ప్రభుత్వ భూముల కేసులపై విచారణ సందర్భంలో రెవెన్యూ అధికారులు సరైన సమయంలో కోర్టుకు హాజరుకావడం లేదని, సత్వర న్యాయం కోసం రెవెన్యూ అధికారులు కోర్టుకు సహకరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు నల్ల నాగేంద్ర ప్రసాద్,పంచాజ్ఞుల ప్రదీప్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,సునీల్ తదితరులు ఉన్నారు.

## వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి జూన్ 20 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డు పరిధిలో గల కొత్త బస్టాండ్ ఏరియాలో ఇళ్లలోకి వర్షం నీరు రాకుండా చర్యలు తీసుకోవా లని ఆసిఫాబాద్ డిపో మేనేజర్‌కు అవార్డు కౌన్సిలర్ షేక్ అఫ్సర్ గురువారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతు కొత్త బస్టాండ్ ఏరియా సమీపంలో నివసిస్తున్న ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరి బురద,ఇసుక మేటలు



వేస్తు ఇళ్లలోకి పాములు,తేళ్లు చెరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గతంలో కూడా చాలా సార్లు సమస్యను విన్నవించినప్పటికి, సంబంధిత అధికారులు తాత్కాలిక పరిస్కారమే తప్ప,శాశ్వత పరిష్కారం చేయడం లేదని తెలిపారు. అంతేకాకుండా కొత్త బస్టాండ్ మూల మలుపు దగ్గర చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని,ఈ ప్రమాదాల నివారణ కొరకు తక్షణమే శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరారు.తమ వార్డులో నెలకొన్న సమస్యలు తెలియజేసిన వెంటనే డిపో మేనేజర్ స్పందించి త్వరలోనే బెల్లంపల్లి బస్టాండ్‌కు వచ్చి వార్డులో నెలకొన్న సమస్యల పట్ల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కౌన్సిలర్ తెలిపారు.

## బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** గిరిజన సంక్షేమశాఖలో సుదీర్ఘంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ప్రమోషన్లు, బదిలీలు, వెంటనే చేపట్టాలని ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలోని నార్నూర్ మండలం, జామడ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విరామ సమయంలో నిరసన తెలియజేశారు, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్, మరియు లాంగ్వేజ్ పండిట్లకు అప్గ్రేడ్ ప్రమోషన్లు కల్పించాలని, ఖాళీగా ఉన్న అన్ని క్యాడర్లు అర్హత కలిగినవారితో భర్తీ చేయాలని, ఉపాధ్యాయులు ఒకే చోట పనిచేయడం వలన మానసిక ఒత్తిళ్లకు గురి అవుతున్నారు.కావున వెంటనే సంబంధిత అధికారులు గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు, అదే విధంగా భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రేడేషన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపా ధ్యాయ.




గిరిజన సంక్షేమ శాఖలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరవ రాష్ట్ర నాయకులు హెచ్ ఎం,నెహ్రూ, శివాజీ జాదవ్ జనరల్ సెక్రెటరీ ఆదిలాబాద్ జిల్లా మరియు ఉపాధ్యాయులు ఆడే విశ్వనాథ్,ప్రెసిడెంట్ ,పుష్పలత, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతు బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34వార్డుల్లో సరైన రోడ్లు, మంచినీరు,కాలువలు,వీధి దీపాలు,మెయిన్ డ్రైనేజిలు లేక స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని,మెయిన్ డ్రైనేజీలు (ఒర్రె)లు నిండిపోయి నీరు ఒకే చోట నిలుస్తుందని,చెత్త బండ్లు సరిగ్గా రాకపోవడంతో రోడ్లపైనే చెత్త పడేస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ నల్లాలు రావడంలేదని,వీధి దీపాలు వెలగడం లేదని,మెయిన్ రోడ్లపై నీరు నిలిచి బాటసారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని,వర్షాకాల దృష్ట్యా ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్య లోపం లేకుండా చూడాలని ,లేనియెడల ఎంసిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## నులి పురుగుల మందులు పంపిణీ చేసిన కౌన్సిలర్ మమత సంపత్

**సుల్తానాబాద్, జూన్ 20 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ని ఒకటో వార్డు సుగ్గాంపల్లి ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు నులి పురుగుల మందులు ఒకటవ వార్డు కౌన్సిలర్ మమత సంపత్ పంపిణీ చేశారు.అ నంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల ఆరోగ్య దృష్ట్యా 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల మందులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వర్ణ,ఆశ వర్కర్లత తోపాటు ఉపాధ్యాయురాలు,



విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.

## సింగరేణి, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ బదిలీ చేసుకోవాలి: ఐఆర్ఓ త్రినాథ్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** కేంద్ర ప్రభుత్వ అనుమతులకు లోబడి సింగరేణి ఓపెన్ కాస్ట్ పనులు చేయాల్సి ఉంటుందని కేంద్ర పర్యావరణ శాఖకు సంబంధించిన ఇండియన్ రీజనల్ అధికారి త్రినాథ్ సూచించారు. జిల్లాలోని ఆసిఫాబాద్ తిర్యాని రెబ్బెన రేంజ్ పరిధిలోని గోలేటి ఓసిపి, డోర్లి ఓసిపి, డి గ్రేడెడ్ అటవీ ప్రాంతంతోపాటు అటవీ శాఖకు బదిలీ అయిన రెవెన్యూ భూములను కాళేశ్వరం ఎఫ్డిపిటి శాంతారామ్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ గోలేటి ఉపరితల బొగ్గు గనుల్లో భాగంగా 615 హెక్టార్ల అటవీ భూమి బదిలీ అనుమ తుల కోసం ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. దీనికిగాను డోర్లిలో ఇప్పటికే మూసి వేయబడ్డ సింగరేణి గనుల ప్రాంతాన్ని అటవీ శాఖకు అప్పగించనున్నట్లు తెలిపారు. అయితే అనుమతుల కోసం ఇచ్చిన ప్రతిపాదనకు మించి ఎక్కువ అటవీ భూమి బదిలీ కాకుండా చూడాలన్నారు. సింగరేణి అధికారులు ఎప్పటికప్పుడు అటవీ అధికారులతో




సమన్వయం చేసుకుంటూ భూ బదిలీ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎఫ్ఆర్ఓ అప్పలకొండ, బెల్లంపల్లి ఎఫ్డిఓ విజయ్ కుమార్, సింగరేణి జనరల్ మేనేజర్ రవి ప్రసాద్, తిర్యాని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, రెబ్బెన, బెల్లంపల్లి, గిన్నెదరి ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ లు శ్రీధరచారి, సుభాష్, ప్రవీణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు..

### 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ మందుల పంపిణీ



**సుల్తానాబాద్, జూన్ 20 (నినాదం న్యూస్):** ఆరోగ్యమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్ర లు వేయించాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ గా జుల లక్ష్మి రాజమల్లు పిల్లల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు గురువారం స్థానిక ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన 1 నుండి19 సంవత్సరాల పిల్లలం దరికీ మందుల పంపణికార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై విద్యార్థు లకు మాత్రలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండ జోల్ మాత్రలు వేసుకో వాలని అన్నారు. అలాగే పిల్లల పొట్ట లో నులిపురుగులు చేరితే రక్తహీ నత పోషకాల ఆకలి మందగించడం కడుపు నొప్పి వికారం వాంతులు విరోచనాలు బరువు తగ్గ డం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటికి నివారణగా వైద్యుల సూచనల మేరకు మాత్రలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ కట్ల వేణుమాధవ్ వైద్య సి బ్బంది డాక్టర్లు సింధుజ,శ్రీజ, ఉద య, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు రత్నాకర్, మెహ రాజ్, ఏఎన్ఎంలు శారద రమ,సరస్వతి,ఆశ వర్కర్లు కళాశాల సిబ్బంది విద్యార్థుల తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు మాకొద్దు..

### మానేరు నీటినే ఇవ్వాలి



**మంథని జూన్ 20( నినాదం న్యూస్):** మిషన్ భగీరథ ద్వారా ముత్తారం గ్రామం లో సరఫరా చేస్తున్న మంచినీరు దుర్వాసనగా మురికిగా వస్తుందని ఆ నీరు మాకు వద్దు అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మిషన్ భగీరథ అధికారులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గత మూడు రోజుల క్రితం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి భగీరథ నీళ్లు వద్దు అని కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. పంచాయతీ వద్ద సమావేశం నిర్వహించగా గతంలో మానేరు నుంచి ఏ విధంగా మంచినీటిని సరఫరా చేశారో అదే విధంగా గ్రామానికి మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. భగీరథ నీరు మురికిగా, దుర్వాసన వస్తున్నాయని ఈ నీరు త్రాగడం వల్ల అనారోగ్యాల భారిన పడి ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దింతో అధికారులు నీటి పరీక్షలు చేస్తాం అనడం తో ఎలాంటి పరీక్షలు అవసరం లేదని మానేరు నీటిని మాత్రమే సరఫరా చేయాలని గ్రామస్తులు కోరారు. మానేరు నీరు ఇవ్వడానికి విద్యుత్ బిల్లు, వాటర్ ట్యాక్స్ వసూలు చేయాల్సి వస్తుందని పూర్తి స్థాయిలో సమీక్షా చేసి ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో లలిత, ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ రాజ్ కుమార్, ఏఈ ప్రణవ్ తో పాటు వైస్ఎంపిపి సుధాటి రవీందర్ రావు పాల్గోన్నారు.


## పౌర స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు శుభాకాంక్షలు



**మంచిర్యాల టౌన్ జూన్ 20 (నినాదం న్యూస్):** స్వచ్ఛంద పౌర సేవా సంస్థ ఆధ్వర్యంలో కొత్తగా మంచిర్యాల జిల్లాకు వచ్చిన కలెక్టర్ కుమార్ దీపక్‌కు మొక్కను ఇస్తూ కలిసి శుభాకాంక్షలు తెలిపిన స్వచ్ఛంద పౌర సమితి సభ్యులు.ఈసందర్భంగా కలెక్టర్ కు మంచిర్యాల జిల్లా సమస్యలు గురించి నేపథ్యంలో అనేక సమస్యలు చర్చకు వచ్చాయి. ప్రధానంగా మంచిర్యాల జిల్లాలో ప్రాంతాలలో అక్రమ రియల్ ఎస్టేట్ మాఫియా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తుండడం జరుగుతుందని, వారికి పురపాలక సంఘం అధికారులు సైతం వారితో పాటుగా పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు అండదండలు అందిస్తూ ప్రభుత్వ భూములు కబ్జాకు సహకరిస్తున్నారని తెలిపారు. అట్లాగే మంచిర్యాల పట్టణ పరిసరాలలో గల చెరువుల కబ్జా పరిస్థితి వాటిని రక్షించే అధికారులు కరువయ్యారని , వాటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరారు. అదే కాకుండా ఇప్పటికే కోర్టులలో ఉన్న ప్రభుత్వ భూముల కేసులపై విచారణ సందర్భంలో రెవెన్యూ అధికారులు కోర్టుకు హాజరు కావడం లేదని, సత్వర న్యాయం కోసం రెవెన్యూ అధికారులు కోర్టుకు సహకరించాలని తెలిపారు. కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద పౌర సేవా సంస్థ సభ్యులైన అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకుడు తులా మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నాగేంద్రప్రసాద్, మరో ఉపాధ్యక్షులు తెలంగాణ జన సమితి నాయకులు పంచాజ్ఞుల ప్రదీప్, సభ్యులైన బీసీ నాయకులు శ్రీనివాస్, మరియు శేఖర్ రెడ్డి, సునీల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రక్తదానం శిబిరానికి స్పందన

**కాగజ్ నగర్ జూన్ 20 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం అధ్వర్యంలో జేకే గ్రూప్ వ్యవస్థాపకుడు హరి శంకర్ సింఘానియా జన్మదిన సందర్భంగా గురువారం రక్త దానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో




ఎకే మిశ్రా వైస్ ప్రెసిడెంట్, సురేందర్ బియాని CGM,జనరల్ మ్యానేజర్ MSగిరి ,డాక్టర్ నయిం హైమద్ ఖాన్ మాట్లాడుతూ రక్తం దానం చేయడం ద్వారా ప్రసుతి సమయంలో స్త్రీలకు చాలా అవసరం ఆపరేషన్ సమయంలో కూడా ప్రతి ఒక్కరి కి రక్తం అవసరం పడుతుంది మనం ఒక జీవితం కాపాడిన వారు అవుతారు రక్త దానం మహాదానం శిబిరంలో పేపర్ మిల్లు ప్రతినిధులు కార్మికులు ఉద్యోగులు అందరూ పాల్గొన్ని 150మంది పైగా రక్తం దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరీష్ రాయ్.అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ రమేష్ రావు, నాగరాజు డాక్టర్ భాను ప్రకాష్,శశికాంత్, ,తుమ్మ రమేష్ కమల్ లోయ,ప్రవిన్ రెడుక్రాస్ సొసైటీ సిబ్బంది మిల్లు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు 23 ఎకరాల స్థలం కేటాయిస్తాం

## వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా - జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ - టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) నేతలకు హామీ



**ఖమ్మం జూన్ 20,(నినాదం న్యూస్):** ఖమ్మంలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయించి వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలి పారు. ఖమ్మంలోని కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో గురువారం కలెక్టర్ ను అభినందించేందుకు వెళ్లిన... టీయూడబ్ల్యూయుజె (టీజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లగా...ఎట్టి పరిస్థితుల్లో ఈసమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు.జీఓ నెమబెర్ 147 ప్రకారం ప్రభుత్వం 23 ఎకరాల 2 గుంటల భూమిని కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. అందు లో 8 ఎకరాల భూమి అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యేమ్నాయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో, తహసీల్దార్‌లు... సర్వేయర్‌లతో చర్చిస్తున్నట్లు తెలిపారు.అదే ప్రాంతంలో మరో రెండు సర్వే నెంబర్ లలోని భూమికి మార్కెట్ వ్యాల్యూ తక్కువగా ఉన్న....8 ఎకరాల భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు.23 ఎకరాల భూమిని ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. నూతన కలెక్టర్ గా మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.మరో 20 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను పెంచే అవకాశం ఉన్నందున ఈసమస్యను వేగవంతంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి,ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,జి.ప్రశాంత్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అమరవరవు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్,ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్, మందుల ఉపేందర్,అడేపు ఉపేందర్, టెంజూ టౌన్ అధ్యక్షులు ఎలమందల జగదీష్, ఉపాధ్యక్షులు నరాని సాయి,సాయి కార్తీక్,గువ్వల రాజు, గణేష్, వీడియో జర్నలిస్టు సంఘం నాయకులు సాక్షి సతీష్, భూక్య గణేష్, కల్లూరి గణేష్,లంక సునీల్, దేవేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ నేతలు తోట గణేష్, వెంపటి నాయుడు, మోదుగు శ్రీధర్, ఫోటో గ్రాఫర్స్ సాక్షి రాజు, వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న బొగ్గు బ్లాక్‌ను సంస్థకే కేటాయించాలి

## సింగరేణికి అన్యాయం చేస్తే చరిత్ర క్షమించదు - ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల



**ఖమ్మం జూన్ 20, (నినాదం న్యూస్):** సింగరేణి సంస్థ పరిధి లో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించమని కోరుతున్నాంని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి ఇదే విషయం విన్నవించ బోతు న్నాం తెలంగాణ ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన, కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ భవిష్యత్తు కొనసా గాలంటే కొత్త గనులు రావడం తప్పనిసరిని అన్నారు. ఈ గనులను వేలంపాట ద్వారా కాక నేరుగా ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి కేటాయిం చమని అడుగుతున్నాం, కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నికి చెందిన వారు కనుక ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ప్రధాన మంత్రితో అఖిలపక్షం ద్వారా కలవడానికి సహకరించాలని కోరు తున్నాంని అన్నారు. అఖిలపక్షం ద్వారా ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. మా ప్రాంతం గనులు మాకు ఇవ్వండి అని అడగడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల వేలం పాటదారులు ఇప్పటివరకు ఆ గనులను చేపట లేదు, కనుక వాటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని కోరుతున్నాం అన్నారు. 2015లోమైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ కు సవరణ చేసినప్పుడు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు దానికి భిన్నంగా వేలం పాటలు నిర్వహించకూడదు అంటున్నారని ఇది చాలా విడ్డూరంగా ఉందన్నారు. వేలంపాటలో పాల్గొనకూడదు అని ఒక పక్క నిర్ణయం తీసుకొని సింగరేణిని పక్కకు ఉంచిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు, తమకు అత్యంత సన్నిహిత మైన ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా ఏర్పాటు చేశారు ఇక్కడ వేలంపాటలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకొని ఒడిస్సాలో మాత్రం వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం ఇకనైనా మానుకోవాలని, వారి పాలనలో సింగరేణి విధ్వంసానికి గురైందని, గనులు మూతపడ్డాయని కొత్త గనులు రాలేదని, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది అన్నారు. సింగరేణి సంస్థను, సింగరేణి ఆస్తులను, సింగరేణి ప్రాంత కొత్త గనులను కాపాడుకోవడం కోసం తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, ఇప్పటికే గత ప్రభుత్వ బొగ్గు శాఖ మంత్రిని తాను కలిసానని, ఇప్పుడు కూడా ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రిని అవసరమైతే ప్రధానినీ కలవడానికి వేడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ, కోల్ ఇండియా కంటే మెరుగైన పనితీరు గలది సింగరేణి తెలంగాణ వెలుగుల ఖని గతంలో ఒరిస్సా రాష్ట్రంలోని బొగ్గు గనిని, వేలం లేకుండా సింగరేణికి ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంగా ఇవ్వాలని అడుగుతున్నాం. తెలంగాణ లోని బొగ్గు గనులు సింగరేణి కే కేటాయించాలని అడుగుతున్నాం సింగరేణికి సాధ్యం కాని గనుల వేలం వేసుకోవాలి తెలంగాణ ప్రజల గుండెచప్పుడు సింగరేణి ఎన్నో లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించింది సింగరేణిని అన్నారు. అలాంటి సింగరేణి దివాళా తీసే విధంగా జరుగుతున్న కుట్రను క్షమించం సింగరేణికి అన్యాయం చేస్తే చరిత్ర క్షమించదుని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం సత్తుపల్లి వైరా శాసన సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యం

## నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్) :** సూర్యాపేట నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి కృషి చేస్తానని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి కార్యకర్తకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ప్రజల గురించి ప్రజా సమస్యల గురించి మాట్లాడటం మానేసి కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొడతామని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడటం సబబు కాదని విమర్శించారు. చత్తీస్ ఘడ్ కరెంటు ఒప్పందంపై జ్యుడీషియల్ కమిషన్ ను తప్పు పట్టడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల కోసమే పనిచేస్తానని జిల్లా మంత్రులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల ను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి, కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు నాయకుల నడుమ ఘనంగా నిర్వహించారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం

## పాల్గొన్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, జూన్ 20(నినాదం న్యూస్):** జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా గురువారం వినాయక్ నగర్ డివిజన్ లోని వాజ్పాయ్ నగర్ లోని ఎంపీపీ పాఠశాలలో, డి ఏ వి పబ్లిక్ స్కూల్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ భువాన్ లు ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నులిపురుగుల యొక్క నిర్మూలన దినోత్సవాన్ని 1వ సం " నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ నులిపురుగులను నిర్మూలించే లక్ష్యంతో దీనిని నిర్వహిస్తారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద నులిపురుగుల నివారణ కార్యక్రమంగా పరిగణించబడే ఈ దినోత్సవాన్ని భారతదేశంలో 2015లో ప్రారంభించారని తెలిపారు. అనంతరం టాబ్లెట్ లను పంపిణి చేసి పిల్లలకు టాబ్లెట్స్ ను పిల్లలకు వేశారు. ఈ కార్యక్రమంలో లో డిఏవి స్కూల్ రీజినల్ డైరెక్టర్ విన్నకోట శేషాద్రి, ఎంపీపీ స్కూల్ ప్రిన్సిపాల్ శిల్ప, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఊడత నవీన్, భాగ్యలక్ష్మి, సాయి సురేష్, గోపాల్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు ఇష్టంగా పాఠశాలకు వచ్చేలా బోధన చేపట్టాలి

## "అక్షరాభ్యాస్ స్కూల్" ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద




**కుత్బుల్లాపూర్, జూన్ 20 (నినాదం న్యూస్)** చిన్నారులు భయము కష్టము అని కాకుండా ఇష్టముతో పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస్ స్కూల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల విద్యా విధానంలో కాలానుగుణంగా మార్పులు తీసుకురావాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల మేదస్సుపై ఒత్తిడి లేకుండా ఆటపాటలతో ప్రాథమిక విద్య కొనసాగించాలని సూచించారు. విద్యార్థుల ఇష్టాలకు అనుగుణంగా వారిని ఆయా రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ సీనియర్ ఇబ్రహీం ఖాన్, నవాబ్ బాయ్, చిన్న చౌదరి, చెట్ల వెంకటేష్, బాబీ చౌదరి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్

## ప్రజల సౌకర్యార్థం పెండింగ్ పనులను సత్తువమే పూర్తి చేయాలి




**కుత్బుల్లాపూర్, జూన్ 20 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్ష తన కమీషనర్ రామకృష్ణ రావు ఎస్. ఈ సత్యనారాయణ తో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్‌లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, అవసరమైన మౌలిక సదుపాయా లపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమ స్యల పరిష్కారానికి కృషి, పెండింగ్‌దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్‌లు, ఎస్ఎన్‌డిపి నాలా, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్ ప్యాచ్ వర్క్స్, పెరిగిన చెట్లు, విద్యుత్ తీగలు, స్తంభాలు, వరద నీటి తొలగింపు చర్యలు, పురాతన నిర్మాణ సముదాయాల పట్ల జాగ్రత్త, వంటి విషయాలపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, మాన్సూన్ టీమ్, ఆయా విభాగాల అధికారులతో సుధీర్ఘంగా చర్చించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



# పుష్ప రిలీజ్ రోజే ఛావా విడుదల

## రెంటిలోనూ రష్మికే హీరోయిన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కలిసి నటిస్తున్న సినిమా 'పుష్ప - 2 ది రూల్'. సుకుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కాలవాల్సి ఉండగా, షూటింగ్ ఆలస్యంతో డిసెంబర్ 6కు మార్చారు. అయితే, రష్మిక మాత్రం ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఎందుకు అంటే.'ఛావా' కూడా అదేరోజు.. రిలీజ్ కాబోతోంది. పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయిపోయింది రష్మిక. దీంతో ఆమె ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమా తర్వాత వరుస అవాకాశాలతో దూసుకుపోతోంది. పుష్ప తర్వాత మరో భారీ హిట్ సినిమా 'యానిమల్'. దీంతో రష్మికకు బాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోయింది. వరుస ప్రాజెక్ట్ లతో బిజీ బిజీగా ఉంది. విక్కీ కౌశల్ తో ఆమె నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజి జీవిత కథ ఆధారంగా ఈసినిమా తెరకెక్కుతోంది. అయితే, ఆ సినిమా కూడా డిసెంబర్ 6నే రిలీజ్ అవుతుందట. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని, ఏదో ఒక సినిమాపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారట రష్మిక. రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి. 'పుష్ప' ఇప్పటికే బాలీవుడ్ ని షేక్ చేయడం, ఛత్రపతి శివాజీ లాంటి పవర్ ఫుల్ కథ కావడంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి ప్రేక్షకుల్లో. రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని అనుకుంటున్నారట. అయితే బీ టౌన్ లో వినిపిస్తున్న మరో వార్త ఏంటంటే? 'ఛావా' సినిమాని పోస్ట్ పోన్ చేసే యోచనలో ఉన్నారట మేకర్స్. పుష్ప - 2' సినిమా నుంచి రిలీజైన రెండు పాటలు, అల్లు అర్జున్ లుక్ అన్నీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ అయితే ఫిదా అయిపోయారు. దీంతో ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేశారు చాలామంది. అయితే, ఇప్పుడు దాన్ని పోస్ట్ పోన్ చేస్తూ ప్రకటించారు. దానికి కారణం కూడా చెప్పింది మైత్రీ మూవీ మేకర్స్. సినిమా షూటింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పోస్ట్ ప్రొడక్షన్ కి కూడా టైం పడుతుందని, క్వాలిటీ సినిమాని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే సినిమా పోస్ట్ పోన్ చేసినట్లు చెప్పింది. సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప' బాక్సాఆఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అటు నార్త్ లో కూడా ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించారు. 'పుష్ప 2'లో మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాజిల్, కన్నడ హీరో ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేవి శ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

# కల్కి ఓ అద్భుత సినిమా


## ప్రీ రిలీజ్ వేడుకల్లో ప్రముఖుల ఆనందం



కథే కాదు... ఆ ప్రపంచానికి సంబంధించిన విజువల్స్ మొదలు కొని ప్రతి అంశాన్నీ ఊహించుకుని భవిష్యత్తుతో ముడిపడిన ఓ అద్భుతమైన సినిమాని తెరకెక్కించాడు నాగ్ అశ్విన్. ఇందులో నేనొక భాగం కావడం నాకెంతో గర్వకారణం అన్నారు ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్. ఆయన ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. ప్రభాస్ కథానాయకుడు. అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ 'ఈ సినిమా ఓ కొత్త ప్రపంచం. నాకు ఎప్పటికీ మరిచిపోలేని అనుభవాన్నిచ్చింది. నాగ్ అశ్విన్ ఈ కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఏం తాగితే ఇలాంటి ఆలోచనలు వస్తాయా అనిపించింది. నిర్మాత అశ్వనీదత్ లాంటి నిర్మాతని ఇదివరకు నేనెప్పుడూ కలవలేదు. ఆయన వ్యక్తిత్వం ఎంతో గొప్పది' అన్నారు. దీపికా పదుకొణె కథానాయిక. కమల్ హాసన్ ప్రతినాయకుడిగా నటించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి ముంబయిలో చిత్రబృందం విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించింది. ఈ సందర్భంగా యువ కథానాయకుడు రానా దగ్గుబాటి అడిగిన పలు ప్రశ్నలకు చిత్రబృందం సమాధానమి చ్చింది. వేడుకలో తొలి టికెట్‌ని అమితాబ్ బచ్చన్ కొని కమల్‌హాసన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడుతూ 'ఇలా తొలి ఆట తొలి టికెట్‌ని పొందే అవకాశం 'షోలే' సినిమాకి దక్కుంటే బాగుండేది. కొన్ని వారాలపాటు ఆ సినిమా టికెట్ కోసం ఎదురు చూడాల్సివచ్చింది. అప్పట్లో ఆ సినిమాని చూసిన అభిమానులకంటే ఎక్కువగా ఇప్పుడు 'కల్కి 2898 ఎ.డి'ని చూస్తారని ఆశిస్తున్నా. నా గురువు, మార్గదర్శి బాలచందర్‌లాగా అసాధారణమైన మనుషులు చాలా సాధార ణంగా కనిపిస్తుంటారు. అందుకే అలాంటివాళ్లతో మాట్లాడేవరకూ వాళ్లపై ఓ అభిప్రాయానికి రాను. సాధారణమైన వ్యక్తిలాగే వచ్చిన నాగ్‌అశ్విన్ కథ చెప్పడంలో నేర్పుని చూసి అద్భుతం అనిపించింది. సినిమానీ అంతే నేర్పుగా తెరపైకి తీసుకొచ్చాడు' అన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ 'నేను కన్న కలల కంటే గొప్పది ఈ సినిమా. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొ ణెలతో కలిసి నటించడం అద్భుతమైన అనుభవం' అన్నారు. దీపికా పదుకొణె మాట్లాడుతూ 'ఇందులో నేను తల్లి పాత్రలో కనిపిస్తా. నాగ్ అశ్విన్ కథ చెప్పినప్పుడు ఇదివరకెప్పుడూ లేని ఓ కొత్త అనుభవం కలిగింది' అన్నారు.

నినాదం సినిమా

# లక్కీ భాస్కర్‌తో వస్తున్న దుల్కర్




విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ నటుడిగా జాతీయ స్థాయిలో చక్కని గుర్తింపు సొంతం చేసుకున్నారు దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' లాంటి చిత్రాలతో విజయాలను అందుకున్నారు. ఆయన తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితారభారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపించ నున్నారు. ఈ చిత్రం నుంచి 'కోపాలు చాలండి శ్రీమతి గారు...కొంచెం కూల్ అవ్వండి మేడం గారు' అంటూ సాగే గీతాన్ని యూనిట్ బుధవారం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ గీతాన్ని విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు ఆలపించారు. శ్రీమణి సాహిత్యం ఈ గీతానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నిమిష్ రవి, ఎడిటర్:నవీన్ నూలి

# క్లీంకార రాకతో జీవితాలు పరిపూర్ణం

## ఉపాసన ఎమోషన్ వీడియో



రామ్ చరణ్, ఉపాసనల గారాలపట్టి క్లీంకార మొదటి పుట్టినరోజు ఈరోజు సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు వెల్లువెతుతున్నాయి. ఉపాసన ప్రసవించి ఏడాది అయింది.ఈ విషయాన్ని చెబుతూ తన కుమార్తెకు విషెస్ చెబుతూ ఉపాసన ఓ ఎమోషనల్ వీడియో షేర్ చేశారు. 'నా ప్రియమైన క్లీంకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నీ రాకతో మా జీవితాలు పరిపూర్ణమయ్యాయి. మా జీవితాల్లో ఆనందం నింపినందుకు ధన్యవాదాలు' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేశారు. ఈ వీడియోను ఇప్పటికీ లెక్కలేనన్నిసార్లు చూసినట్లు ఉపాసన ఆ వీడియోలో చరణ్, ఉపాసనతోపాటు ఇరు కుటుంబాల వారు క్లీంకార పుట్టినప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు. గతేడాది ఉపాసన పుట్టినరోజు నాడు చరణ్ ఈ వీడియోను షేర్ చేశారు. ఇప్పుడు దాన్నే మరోసారి ఆమె అభిమానులతో పంచుకున్నారు. క్లీంకార డెలివిరీ టైమ్ నుంచి తమ కుటుంబంలో ఎలాంటి సందడి వాతావరణం నెలకొందో అన్న విషయాలను ఈ వీడియోలో చూపించారు. ఇక క్లీంకారకు మెగా అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'లిటిల్ వండర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు' అని కాజల్ కామెంట్ పెట్టగా.. 'హ్యాపీ బర్త్‌డే లిటిల్ స్టార్' అని కియారా అద్వాణీ, రకుల్ ప్రీత్ సింగ్ రిప్లై పెట్టారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిళట్టింట వైరల్ అవుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741